విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 29 డిసెంబరు 2024 8 పేజీలు

సమస్యలపై సీపీఐ అలుపెరుగని పోరాటం

శత వార్షికోత్సవాలలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-అమరావతి : పేదలకు అండ ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో అమరావతి సీపీఐ కార్యాలయంలో శనివారం పార్టీ శతవార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1885లో కాంగ్రెస్ పార్టీ స్థాపన, బ్రిటిష్ పాలన, అనంతరం 1925లో కమ్యూనిస్టు పార్టీ స్థాపన దాని ప్రాధాన్యత, విశిష్టత గురించి వివరించారు. దేశ స్వతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని కొనియాడారు. దేశ స్వాతంత్ర అనంతరం పార్లమెంటు, అసెంబ్లీలలో సీపీఐ పాత్ర గణనీయంగా పెరిగిందన్నారు. దేశంలో అనేక సమస్యలపై సీపీఐ అలుపెరుగని పోరాటాలు చేసి వాటిని సాధించిందని గుర్తుచేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని గత నాలుగు సంవత్సరాలుగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు వివిధ రూపాలలో ఆందోళనలు కొనసాగిస్తున్నారని, ప్రధాని మోదీ స్పందించడం లేదని ధ్వజమెత్తారు. మోదీ తీసుకొచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో కుల పార్టీల ప్రాబల్యం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలను తీర్చే విధంగా పార్టీలు ఉండాలని సూచించారు. రాజధాని అమరావతిని కొనసాగించేందుకు సీపీఐ అనేక పోరాటాలు కొనసాగించిందని అన్నారు. గ్రామాలలో సీపీఐ బలపడవలసిన ఆవశ్యకత ఎంతైనా మిగతా 2లో ...

మాతృభాషపై మమకారం పెంచుకోండి

-6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): మాతృభాషపై ప్రతి ఒక్కరూ మమకారం పెంచుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు స్థానిక కేబీఎన్ కళాశాలలో వనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ సీజేఐ ఎన్వీ రమణ మాట్లాడుతూ తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారు చెప్పారు. సహజసిద్ధంగా ఉండేలా మాతృ భాష పై పట్టు సాధించాలని, ఆంగ్ల భాష రాకుండానే కపిల్ దేవ్ భారతదేశానికి కెప్టెన్ అయ్యారు. ఈ సందర్భంగా 'మార్పు' పేరుతో ముద్రించిన మాహాసభల ప్రచురణ గ్రంధాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆవిష్కరించారు. 'దివ్య వేదవాణి భారీ పుస్తకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలుగు భాష కోసం కృషి చేసిన కవులు, రచయితలు, తెలుగు ప్రముఖులు చిత్రపటాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఉదయం ఆచార్య ముసుగు శ్రీనివాసరావు పర్యవేక్షణలో కూచిపూడి నాట్య ప్రదర్శన కనువిందు చేసింది. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రంగం రాజేష్ బృందం ప్రజా గీతాలు, డాక్టర్ దామోదరం గణపతిరావు జానపద గేయాలు అలరించాయి.

క్షతగాత్రులకు నగదు రహిత వైద్యసేవలు

అధికారులను ఆదేశించిన కలెక్టర్ నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్‌లోనే సమీప ప్రైవేట్ ఆసుపత్రిలోనూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకం ద్వారా రూ.30,000 వరకు నగదు రహిత వైద్యసేవలు తక్షణమే అందించేలా చర్యలు మిగతా 2లో ...

పేదల ప్రధాని మన్మోహన్ సింగ్ : మాల్యాద్రి- 8లో...

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి

- మాతృభాష ఎంతో విలువైంది
- ఆధునిక కోర్సులతో పాటు సాంప్రదాయ కోర్సుతలకు ప్రాధాన్యతనివ్వాలి
- ఏఎన్‌యూ పూర్వ విద్యార్థుల సమావేశంలో మాజీ సీజేఐ ఎన్వీ రమణ

విశాలాంధ్ర-మంగళగిరి : సమాజం సంతోషంగా ఉంటే మనం కూడా ఆనందమయ జీవితాన్ని గడుపుతామని సుప్రీం కోర్టు మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం శనివారం ఇక్కడి డైక్ మన్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశానికి సంఘం డైరెక్టర్ ఆచార్య జీవీఎస్ఆర్ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ సమాజంలో అల్లర్లు, గొడవలు, కొట్లాటలు ఉంటే మనందరం సుఖమైన జీవితాన్ని గడపలేమన్నారు. ధన సంపాదన ముఖ్యమైనా దానికన్నా సమాజ హితంకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతృభాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎన్వీ రమణ సూచించారు. మనలోని భావాలను మాతృభాష ద్వారా వ్యక్తపరిస్తే అందులో కనిపించే భావోద్వేగం సరైన క్రమంలో చెప్పగలుగుతామని చెప్పారు. నేటి రోజుల్లో మిగతా 2లో ...

యువతకు బంగారు భవిష్యత్తు

జాబ్ మేళా లక్ష్యం లక్షలాది మందికి ఉద్యోగాలు : ఎంపీ కేశినేని శివనాథ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఉద్యోగావకాశాలు ద్వారా యువతకు బంగారు భవిష్యత్తును అందించేందుకు జాబ్ మేళాతో లక్ష మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మరోకరికి ఉద్యోగావకాశం కల్పించాలన్నారు. జిల్లాలో లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు వారు తెలిపారు. వికసిత్ భారత్ మోగా జాబ్ మే ఆ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మిగతా 2లో ...

గణాంకాలతో సమాచారం ఇవ్వాలి

ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమతమ శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగుల వివరాలను కాడర్ ఉపకులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలతో కూడిన సమాచారం సమర్పించాలని ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అన్నారు. జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్‌లో అభిప్రాయాలు, వినతులను సమర్పించేందుకు వచ్చే కుల సంఘాలు, ప్రజలకు ప్రత్యేక కౌంటర్లు ద్వారా నమోదు చేసి టోకెన్ల జారీ చేయడం ద్వారా ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ శనివారం కృష్ణాజిల్లాలో పర్యటించింది. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబందించిన మిగతా 2లో ...

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలపై సీపీఐ అలుపెరుగని పోరాటం

ఉందన్నారు. పనిచేసే పార్టీని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్రం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు సాగించింది కమ్యూనిస్టు పార్టీ అని గుర్తుచేశారు. ముఖ్యంగా సీపీఐ కార్యకర్తలు రాబోయే రోజుల్లో పోరపాటుకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, సీపీఐ పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఖైరాపట్నం రామకృష్ణ, సత్తెనపల్లి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఇర్మియ గుంటూరు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు పచ్చల సాంబశివరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మండల సీపీఐ కార్యదర్శి పోతుకొండ నాగేశ్వరరావు అమరావతి సీపీఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవ, పట్టణ కార్యదర్శి మున్ని, మల్లేశ్వరి, వెంకటరమణ, లక్ష్మీనరసింహ, సామ్రాజ్యం, పద్మ, రాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ కమ్యూనిస్టులను ముప్పాళ్ల నాగేశ్వరరావు, మారుతివరప్రసాద్, రామకృష్ణ, రాము, శ్రీనివాసరావు పాల్గొని పూలమాలలతో సత్కరించారు. అనంతరం సీపీఐ ఆధ్వర్యంలో అమరావతి పట్టణంలోని శివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఐ జిందాబాద్ అంటూ 100 వ్యవస్థాపన దినోత్సవం జయప్రదం చేయాలని నినాదాలు ఇచ్చారు.

యువతకు బంగారు భవిష్యత్తు

పీబీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన జాబ్ మేళాను ఎంపీ, కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యేలు బోండా ఉమ, గద్దె రామమోహన్‌రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాన్ని కూడా హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేసి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. రిలయన్స్, జిందాల్, గూగుల్, టీసీఎస్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గంలో జాబ్ మేళాలు నిర్వహించటంతో పాటు యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు జనవరి 5 నుంచి ఎంఎస్ఎంఈపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విప్రో, టాటా, పెనాసోనిక్, టెక మహేంద్ర, ఫస్ట్ సోర్స్, ఇసుజు, స్మార్ట్‌బ్రైన్స్, వరుణ్ మోటార్స్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకులు వంటి అనేక కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చైతన్య, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ఉషారాణి, సాయిబాబా, ప్రసాద్, సాంబశివరావు, అపర్ణ పాల్గొన్నారు.

గణాంకాలతో సమాచారం ఇవ్వాలి

అంశాలపై ఆయా కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగసంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలు, సూచనలను ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షాహిద్ బాబు షేక్ ఇతర అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మొత్తం 337 వినతులు, మెమోరాండాలను వివిధ షెడ్యూల్డ్ ఉప కులాల ప్రతినిధులు కమిషన్‌కు అందించారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రెవెన్యూ డిజన్ అధికారి కె. స్వాతి, డిఎస్పిఎండి. అబ్దుల్ సుభాన్, సహాయ సంక్షేమ అధికారులు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆర్ గంగాధర రావు, డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, జెడ్పీ సీఈఓ కే. కన్నమనాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షేక్ షాహిద్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు నగదు రహిత వైద్యసేవలు

తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు 1033 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేస్తే జాతీయ రహదారుల అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయ చర్యలు చేపడతారని వాహనదారులకు అవగాహన కలిగేలా పూర్తిస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై నిర్దేశించిన సమయంలోనే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీటీసీ కె.సీతారామిరెడ్డి, ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ బాషా, జాతీయ రహదారులు పీడీ టి.పార్వతీశం, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రవికాంత్, గుంటూరు ఆర్టీఓ ప్రసాదు, తెనాలి ఆర్టీఓ శ్రీహరి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ విజయ ప్రకాష్, నగరపాలక సంస్థ ఎస్ఈ కె.నాగమల్లేశ్వర రావు, ఆర్ అండ్ బీ ఈఈ విశ్వనాథరెడ్డి, 108 జిల్లా కోఆర్డినేటర్ నాగదీప్, ట్రాఫిక్ సీఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం కోసం తల్లి హత్య

కోడుకు, కోడలు అరెస్టు
49 గ్రాముల బంగారం ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): బంగారం కోసం కన్న తల్లిని కోడుకు, కోడలు హత్య చేశారు. అప్పులపాలై ఆస్తి పంచాలని తల్లిని అడగా, అందుకు నిరాక రించింది. దీంతో కోడుకు, కోడలు కలిసి ఆమెను హత్య చేశారు. ఈఘటన విజయ వాడ గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుణదల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శనివారం ఏసీపీ దామోదర్ వివరాలను వెల్లడించారు. మధురానగర్ పప్పులమిల్ సెంటర్‌లో లక్ష్మీ(62) ఒంటరిగా నివాసముంటుంది. ఈనెల 25వతేదీ అర్ధరాత్రి లక్ష్మీ అనుమానాస్పదంగా మృతి చెందింది. సమాచారం అందుకున్న చిన్న కుమారుడు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించాడు. తల్లి ఒంటిపై ఉండాల్సిన బంగారం లేకపోవడంతో అనుమానం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన గుణదల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన పై పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాస్ బృందం విచారించారు. ఘటన జరిగిన రాత్రి మృతురాలి పెద్ద కొడుకు సాంబశివరావు అతని భార్య వాణితో కలిసి ఆస్తి విషయంలో తల్లితో గోడవపడినట్లు తెలిసింది. మృతురాలి అంత్యక్రియలకు కూడా వారు రాకపోవడంతో వారిపై అనుమానంతో వారి కదలిక లపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ నెల 27వతేదీన సత్యనారాణపురం రైల్వేస్టేషన్ పరిధిలో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో తల్లిని హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేశారు.

అప్పులపాలై...ఆస్తి కోసం హత్య

మంగళగిరికి చెందిన సాంబశివరావు, వాణిలు భార్యాభర్తలు, వీరికి ఇద్దరు పిల్లలు. సాంబశివరావు ఆటోనడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం సాంబశివరావుకు పక్షవాతం రావడంతో తనకున్న అప్పులు తీర్చేందుకు తనకు రావాల్సిన వాటా గురించి తల్లిని అడగాలని నిర్ణయించుకున్నాడు. ఈనెల 25వతేదీన విజయవాడ మధురానగర్‌లోని తల్లి ఇంటికి వచ్చి అప్పులపాలై ఇబ్బం దులు పడుతున్నానని, డబ్బులు ఇవ్వాలని అడిగాడు. డబ్బులు ఇవ్వనని చెప్పడంతో తల్లిని చంపి ఆమె వద్ద ఉన్న బంగారం తీసుకుందామని ప్లాన్ వేశాడు. రాత్రి నిద్రపోతున్న సమయంలో తలగడ దిండితో తల్లి ముఖంపై గట్టిగా నొక్కాడు. ఆ సమయంలో అతని భార్య వాణి అత్త కాళ్లు కదపకుండా పట్టుకుంది. కొద్దిసేపటికి ఆమె చనిపోయిందని నిర్ధారించుకుని ఆమె ఒంటిపై ఉన్న 49 గ్రాముల బంగారం అభరణాలు తీసుకుని అక్కడ నుంచి మంగళగిరి వెళ్లిపోయారు.

తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలుసుకుని అంత్యక్రియలు వెళితే పట్టుకుంటారనే భయంతో అక్కడకు వెళ్లకుండా రైల్వేస్టేషన్ దగ్గర ఉండిపోయారు. హైదరాబాద్ వెళ్లిపోవడానికి బయలుదేరుతున్న సమయంలో గుణదల సీఐ శ్రీనివాస్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి చోరీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేధించిన పోలీసులకు పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు అభినందించారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి

అధికంగా వినియోగిస్తున్న సోషల్ మీడియా ద్వారా కూడా మన మాతృభాషలోనే కార్యకలాపాలు సాగిస్తే మాతృభాషకు పూర్వవైభవం తీసుకువచ్చిన వారిలా మిగులుతారని సూచించారు. దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా మాతృభాషను మాత్రం మరువద్దని సూచించారు. అత్యున్నత స్థాయి ఉద్యోగాల వైపు పైనుంచి మీరు మాతృభాషతోపాటు ఇతర భాషను కూడా అభిమానించాలని సూచించారు. అత్యున్నత స్థాయిలో నిలిచారని పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ రెక్టర్ ఆచార్య కె.రత్న షీలా మణి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం గడిచిన 48 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి సాధించేందుకు ప్రతిఒక్కరు వారి వారి స్థాయిలో సహకారం అందించారని పేర్కొన్నారు. ఉన్నత శిఖరాల వైపు పయనించిన ఎందరో పూర్వ విద్యార్థులు వర్సిటీకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘ సమావేశాలు నిరంతరం కొనసాగేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

సత్యనారాయణపురం సీఐగా ఎస్‌వీవీఎల్ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ సీసీఎస్‌లో పని చేస్తున్న ఎస్‌వీవీఎల్ లక్ష్మీనారాయణ విజయవాడ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ సీఐగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు స్టేషన్ సిబ్బంది అభినందలు తెలిపారు.

పల్లవించిన ఆర్ అండ్ బి సినీ స్వర తరంగాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆర్ అండ్ బి స్వర తరంగిణి సమర్పణలో శనివా రం హనుమంతరాయ గ్రంథా లయం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను స్వరతరంగాలలో విహరింపచేసింది. శివశర్మ నేతృత్వంలో ప్రణవి అకాడమీ కారుమంచి రాజు పర్యవేక్షించారు. గాయనీ గాయకులుగా పి లక్ష్మీతులసి, ప్రత్యూష, జ్యోతి మంగవేణి, నవనీత, పి శివశర్మ, హనుమత్ ప్రసాద్, వి శ్రీనివాసరావు, కెవి రవి, డేనియల్, రాజా, స్వామి వలు చిత్రాలలోని మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు, ఎక్కడో చూసిన జ్ఞాపకం, చినుకులా రాలి, సింగారాల పైరుల్లోన, జాబిలమ్మ నీకు అంత కోపమా, చూపులు కలసిన శుభవేళ, మన్మధ నామ సంవత్సరం వంటి ఆణిముత్యాల పాటలను శృతిలయల సమ్మిళితంగా స్వరమాధుర్యాన్ని వర్షింప చేస్తూ భావరసభరితంగా పాడి వినిపించారు. ముఖ్య అతిథులుగా టి మునికేశవులు, ఎల్ వి సుబ్రహ్మణ్యంలు విచ్చేసి కళాకారులను అభినందిస్తూ సినీ సంగీత విభావరులు సంగీత సాహిత్య వికాసాలకు తోరణాలు అని అంటూ ప్రసంగించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ముస్లిం మైనార్టీ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మదర్సాలో ఉంటున్న విద్యార్థులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో మారుమూల గ్రామమైనలంక దొడ్డిలోని మదర్ సా అన్వర్ ముస్తఫా హాస్టల్లో నివాసముంటున్న 25 మంది పిల్లలు పెద్దలకు కప్పుకోటనికి దుప్పట్లు మంకీ క్యాపులు లేవని ,చలికి చిన్నారులు చాలా ఇబ్బంది పడుతున్నారు వారిని ఆదుకోమని ముస్లింమైనారిటీ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారిని కోరడమైనది. సభ్యులు వెంటనే స్పందించి వారి అవసరాలను గుర్తించి 30 రగ్గులు, మంకీ కాప్స్ అందజేశారు.హెచ్ ఎస్ ఎన్ ఎస్ ఫుడ్స్అధినేత సయ్యద్ సిరాజ్ దుప్పట్లు, సభ్యులు ఎండి మొబైల్స్ అధినేత జిలానీఅబ్దుల్ అజీజ్ మంకీకాప్స్‌ను సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు షైక్. సూర్దహాన్,కార్యదర్శి అజ్మతున్నిస, ట్రెజరర్ నాగూర్ హుస్సేన్ , ఉపాధ్యక్షులు ఖాజా బిలాల్, సభ్యులు బాబు భాయ్, రజియా టీచర్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి శాప్ కృషి

- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : క్రీడాకారులతోపాటు ప్రజ లందరికీ ఆమోదయోగ్యమైన ప్రాం తాల్లో క్రీడాప్రాంగణాలను అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ కృషి చేస్తుందని శాప్ చైర్మన్ అని మిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడ 4వ డివిజన్ పరిధిలోనున్న వెటర్నరీ కాలనీలో శిథిలావస్థకు చేరిన యూత్ హాస్టల్ భవనాన్ని స్థానిక వెటర్నరీ కాలనీ రెసిడెన్సియల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి శాప్ చైర్మన్ రవినాయుడు శనివారం పరిశీలించారు. యూత్ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరడం కారణంగా అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డగా మారిందని, అలాగే ఆ ప్రాంగణమంతా నిరుపయోగంగా మారిందని అసోసియేషన్ సభ్యులు శాప్ చైర్మన్‌ను వివరించారు. స్థానికులతోపాటు క్రీడాకారులందరికీ ఉపయోగంగా ఉండేలా యూత్ హాస్టల్ భవనాన్ని కూల్చివేసి ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని శాప్ చైర్మన్‌ని అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ స్థానికులకు, అసోసియేషన్ సభ్యులకు ఆమోదయోగ్యమైతే శాప్ ఆధ్వర్యంలో క్రీడాప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. విద్యార్థులకు, యువతకు, క్రీడాకారులకు ఉపయోగకరంగా మల్టీపర్పస్ ఇండోర్ హాలు, స్పోర్ట్స్ రెసిడెన్సియల్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని చర్చించారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తం : ఎస్ఐ గణేష్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ సైబర్ నేరగాళ్ల సెల్ ఫోన్‌లో లింకులు పంపి మీ బ్యాంక్ ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉందని ఎస్ఐ గణేష్ కుమార్ శనివారం ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ కుమార్ పత్రికాముఖంగా తెలియపరుస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షల' పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలర్ట్ చేశారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

పురుగు మందులు ఆథరైజ్డ్ డీలర్ల వద్దే కొనండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: రైతులు తమ పొలాలకు ఏవిధమైన పురుగు మందులు తీసుకున్నా ఆథరైజ్డ్ డీలర్ల వద్దే కొనుగోలు చేసి రశీదులు పొందాలని ప్రైవేటు షాపు లో కొని మోసపోవద్దని ఎడిఎ శ్రీనివాస్ అన్నారు. శనివారం హనుమంతపురం లో జిల్లా వనరులు కేంద్రం వారిచే రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి డిడిఎ జ్యోతి రమణి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

బాలికలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: కిశోరి బాలికలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషా అన్నారు. శనివారం అగినపర్రు మేడూరు హనుమంతపురం పమిడిముక్కల పాఠశాలలో కిశోరి బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరి బాలికలు నాణ్యమైన విద్య వ్యక్తిగత శుభ్రత పాటించాలని పౌష్టికాహారం తీసుకోవాలని బాల్య వివాహాల వల్ల నష్టాలు మానవ అక్రమ రవాణా ఉపాధి నైపుణ్య అభివృద్ధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ డి.వెంకటేశ్వర రావు ఆయా గ్రామాల సర్పంచులు ప్రధానోపాధ్యాయులు ఎఎన్ఎం ఆశావర్కర్లు అంగన్వాడీ టీచర్లు బాలికలు పాల్గొన్నారు.

ప్రజాదరణ పొందుతున్న సంజా ఉత్సవ్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 26వ తేదీ నుండి స్థానిక మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సంజా ఉత్సవ ఎస్‌హెచ్‌జి మేళాలో ప్రజాదరణ పొందుతున్నట్లు యుసిడి పీవో వెంకటనారాయణ అన్నారు. శనివారం ఆయన సంజా ఉత్సవ్‌ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ సంజా ఉత్సవ్ కార్యక్రమం ప్రజల నుండి అపూర్వ స్పందన, ఆదరణ అనుకున్న దాని కంటే ఎక్కువ వస్తుందన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ప్లే ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రతి ఒక్కరిని మంత్రముగ్ధులను చేస్తున్నాయని తెలిపారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నవీన్ కుమార్ అన్నారు. శనివారం కూడేరు, ఐనపూరు గ్రామాల్లో రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూడేరు లో 13 అర్జీలు, ఐనపూరు లో 6 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచ్ వీర్ల నాగరాజు ఐనపూరు సర్పంచ్ కొండా విజయలక్ష్మి కమ్యూనిస్టు నాయకుడు కొల్లి వెంకట్రామయ్య డిటి ఏసుపాదం సర్వేయర్ విఆర్వో లు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లిలో పల్లె పండుగ

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని వేములపల్లి గ్రామంలో 152 మీటర్ల సీసీ రోడ్డు అనుకున్న సమయంలో పూర్తిచేసి గ్రామ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని గుత్తేదారుడు పాటిబండ్ల నరేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 8 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు అత్యంత నాణ్యత తమన్నాలతో నిర్మించిన రోజు ఎంత ఆనందాన్ని ఇచ్చిందని పాటిబండ్ల నరేష్ పేర్కొన్నారు ఈ రోడ్డు నిర్మాణం కు సహకరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈదుల మద్దాల రెవిన్యూ సదస్సులో 6 అర్జీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని ఈదుల మద్దాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వివిధ సమస్యలపై ఆరు అర్జీలను తహసీల్దార్ వై రంగారావుకు అందించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (హెచ్‌హెచ్‌ఎఫ్)కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు & ఏముంటే అది ప్రాతిపదిక"**పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

వ. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	మొత్తం బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1. శ్రీ మల్లేశ్వరరావు దార్ల, 2. శ్రీమతి నాగలక్ష్మి దార్ల, భర్త మల్లేశ్వరరావు దార్ల ఆర్/ఓ. డోర్ నం: 11-92/126, హృదయ్ కాలనీ, వాగు కాలనీ, నున్న, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపి-521212. రుణఖాతా సంఖ్య: AP/VWD/VJDA/A000000460	08.01.2024 & రూ. 23,94,045	28-05-2024 నాటికి మొత్తం బకాయి రూ. 25,18,923/-	22-11-2024 (భౌతికం) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ. 29,13,588 ఇఎండి: రూ.2,91,358/-	08-01-2025 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 15-01-2025 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 16-01-2025 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కృష్ణా జిల్లా, విజయవాడ వెస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, నున్న ఉప-జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం, నున్న గ్రామ పంచాయతీ ఏరియా, ప్లాట్ నం.10, ఆర్ఎస్.నం.359/1లో అసెస్‌మెంట్ నం.4276, డోర్ నం.11-92/126, అన్ని అనుభవ హక్కులతో ఆర్‌సిసి భవనంతో ఉన్న 169.4 చదరపు గజాలు లేదా 141.64 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణం కాలువ మరియు కొంత విస్తీర్ణం 12 అ॥ల వెడల్పు రోడ్డు. పడమర: ప్లాట్ నం.4,5,6 యొక్క స్థలం, ఉత్తరం: 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.9 స్థలం.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPVWDVJDAA460, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
2.	1. శ్రీ శ్రీనివాసరావు గల్లా, తండ్రి శ్రీ పాండురంగారావు, 2.శ్రీమతి శివలీల గల్లా, భర్త శ్రీ శ్రీనివాసరావు గల్లా ఆర్/ఓ.. ఫ్లాట్ నం. టిఎఫ్-4, శ్రీలక్ష్మి రెసిడెన్సీ, ఎస్‌కెవిల్ కాలనీ, తాడిగడప డొంకరోడ్డు, వాటర్ ట్యాంక్ ఎదుట, యనమలకుదురు, విజయవాడ, ఏపి-520007. రుణఖాతా సంఖ్య: AP/VWD/BENZ/A000000100 & AP/VWD/VJDA/A000000256	14.09.2023 & రూ. 29,13,950	28-05-2024 నాటికి మొత్తం బకాయి రూ. 32,40,553/-	10-10-2024 (భౌతికం) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ. 19,04,000 ఇఎండి: రూ.1,90,400/-	08-01-2025 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 15-01-2025 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 16-01-2025 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కృష్ణా జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్. నం: 87/2 లో గల శ్రీ లక్ష్మి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌తో ఉన్న మొత్తం 387.2 చదరపు గజాలు లేదా 323.98 చదరపు మీటర్ల విస్తీర్ణం నుండి 20.0 చదరపు గజాలు లేదా 16.72 చదరపు మీటర్ల అవిభాజ్య భూమి వాటా. డోర్ నం.12-37/2 హద్దులు: ఎం.కృష్ణమూర్తి ఆస్తి, దక్షిణం: శ్రీసాయి రెసిడెన్సీ ఆస్తి, పడమర: 30 అ॥ల వెడల్పు పంచాయతీరోడ్డు, ఉత్తరం: కె.హనుమంతరావు ఆస్తి. షెడ్యూల్-2: పైన 'ఎ' షెడ్యూల్ ఆస్తిలో అన్ని అనుభవహక్కుతో 100 ఎస్ఎఫ్‌టి ఉమ్మడి ప్రదేశం మరియు 20 ఎస్ఎఫ్‌టి స్కూటర్ పార్కింగ్ ఏరియాతో పాటు 750 చదరపు అడుగుల ప్లింత ఏరియా కొలతతో 'శ్రీలక్ష్మి రెసిడెన్సీ' మూడవ అంతస్తులో ఫ్లాట్ నం: టిఎఫ్-4. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.టి.ఎఫ్-3 మధ్య ఉమ్మడి గోడ, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPVWDBENZA100, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
3.	1. శ్రీ వీరేష్‌కుమార్ పసుపులేటి, తండ్రి పసుపులేటి రంగారావు, 2. శ్రీమతి కనకదుర్గ పసుపులేటి భర్త శ్రీ వీరేష్‌కుమార్ పసుపులేటి, ఆర్/ఓ. డి.నం. 5-296, కాకాని పార్క్ సెంటర్, ఉయ్యూరు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏపి-521165. రుణఖాతా సంఖ్య: AP/VWD/BENZ/A000000315 & AP/VWD/VJDA/A000000217	14.09.2023 & రూ.29,12,549/-	28-08-2024 నాటికి మొత్తం బకాయి రూ. 33,98,862	10-10-2024 (భౌతికం) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ. 19,60,000/- ఇఎండి: రూ. 1,96,000/-	08-01-2025 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 15-01-2025 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 16-01-2025 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ పరిధులు, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీలో అసెస్‌మెంట్ నం.6160, డోర్ నం.4-78/1, ఆర్.ఎస్.నం.554/2లో మొత్తం 194.4 చదరపు గజాల విస్తీర్ణంలో "బి.వి.ఎస్ టవర్స్" పేరుతో నిర్మించిన గ్రూప్ హౌస్‌లో సీటీ కుళాయి కనెక్షన్, మెట్లు మొదలైన సౌకర్యాలు మరియు అన్ని ఇతర ఉమ్మడి అనుభవహక్కులతో 100.0 చదరపు అడుగుల కారు పార్కింగ్ ఏరియా, 50.0 చదరపు అడుగుల ఉమ్మడి ఏరియా, 650.0 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 65.0 చదరపు గజాలు లేదా 54.34 చదరపు మీటర్ల విస్తీర్ణపు అవిభాజ్య భూమి వాటాతో (గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నం.జి-3 మొత్తంగా. హద్దులు: షెడ్యూల్ 2: 'ఎ' షెడ్యూల్ (మొత్తం భూమి 194.4 చదరపు గజాల యొక్క హద్దులు-) తూర్పు: పి.వి. ప్రభాకరరావు ఆస్తి-50.0 అ॥లు, దక్షిణం: పంచాయతీ బజార్-35.0 అ॥లు, పడమర: ధనేకుల వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తులు -50.0 అ॥లు, ఉత్తరం: అయినాల రవీంద్రనాథ్, పొన్నం భాస్కరరావు ఆస్తులు -35.0 అ॥లు. 'బి' షెడ్యూలు (ఫ్లాట్ హద్దులు), తూర్పు: ఉమ్మడి కారిడార్, మెట్లు, దక్షిణం: పార్కింగ్ ఏరియా, పడమర: ధనేకుల వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తులు, ఉత్తరం: అయినాల రవీంద్రనాథ్, పొన్నం భాస్కరరావు ఆస్తులు.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPVWDBENZA315, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు: 1. ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏదైతే ఉందో అది & రికోర్స్ బేసిస్ లేని ప్రాతిపదికపై" విక్రయించబడును. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / ఆస్తుల వివరాలు (అనగా. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు తెలిసిన ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా విస్మరించదానికి సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీగా కాదు. వాస్తవంగా ఉన్న విస్తీర్ణం& కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3.సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా జారీ చేయబడిన ఇ-వేలం విక్రయ నోటీసు.. సాధారణ ప్రజానీకానికి బిడ్‌లను సమర్పించమని కోరుతూ ఆహ్వానం. ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు పరిగణించబడదు. సెక్యూర్డ్‌క్రెడిటార్ వద్ద దస్తావేజుల నకళ్లను పరిశీలించాలని, బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / ఆస్తిపై ప్రభావం చూపే బకాయిల ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని ఆసక్తిగల బిడ్డర్లకు సూచించడమైనది. 4. వేలం/బిడ్డింగ్ **https://www.bankeauctions.com** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే ఉంటుంది లేదా వేలం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ **M/sC1 IndiaPrivate Limited,** వారు ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి, సమన్వయం చేస్తారు. **5.** బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సొంత సిస్టమ్ స్తంభించడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం ఉద్దేశిత బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదించు నం. 7291981124, 25 26), సహాయ ఇ-మెయిల్ **Support@bankeauctions.com,** శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇ-మెయిల్: **andhra@c1india.com** ను సంప్రదించవచ్చును. **7.** ఇ-వేలం విక్రయంలో పాల్గొనే బిడ్డర్లు ముందుగా **https://www.bankeauctions.com** లో తమ పేరును నమోదు చేసుకుని వినియోగదారు ఐడీ,పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుంచి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించడమైనది. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధర లో 10శాతం (పైన పేర్కొన్నది) ఉండే రీఫండ్ చేయదగిన ఎర్నెస్ట్ మనీడిపాజిట్ (ఇఎండి)ని డిపాజిట్ (పైన పేర్కొన్నది) చేయాలి. డిమాండ్‌డ్రాఫ్ట్//నెఫ్ట్/ఆర్టీజీఎస్ ద్వారా **"హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరిట 15-01-2025 వరకు లేదా అంతకు ముందుగా చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు సీలు వేసిన కవర్‌లో ఇఎండి కోసం తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సరిగా పూర్తి బిడ్ ఫారం **(https://www.bankeauctions.com** లో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్ రీజినల్ ఆఫీస్, డోర్ నం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ మెయిన్‌రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు 15-01-2025 సాయంత్రం 05:00 గంటల వరకు పంపవచ్చును. సీలు వేసిన కవర్‌పై "పైన పేర్కొన్నట్లుగా ఆస్తి కొరకు రుణ ఖాతా సంఖ్యలో ఇ-వేలం వేలంలో పాల్గొనడానికి బిడ్" అని రాయవలెను. **10.** ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ **M/SC1India Pvt Ltd** కి ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి ఇఎండితో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల (పైన పేర్కొన్న రిజర్వు ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి, సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు పేర్కొన్న ఇఎండీని చెల్లించిన వారు) వివరాలను నిర్ధారిస్తారు. **11.** అర్హత పొందిన బిడ్డర్‌ల మధ్య అర్హత పొందిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో ప్రతిసారీ "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారీ ఇ-వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. **12.**ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడేందుకు తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - ఆఫీస్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా. విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-520008 మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.**విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి/పే ఆర్డర్/నెఫ్ట్/ఆర్టీజీఎస్/చెక్ ద్వారా చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలం అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండీతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం, బిడ్ మొత్తంలోని మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి రాతపూర్వకంగా మరింత సమయాన్ని మంజూరు చేయవచ్చు. **17.**విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్ చెల్లించాలి (విక్రయానికి వచ్చిన ఆదాయంలో) మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి మరియు అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి సరిపోతుందని భావించి పొడిగించిన ఇతర సమయంలో ఇఎండి సర్దుబాటు చేయడం ద్వారా అమ్మకపు ధర మొత్తాన్ని (1% టీడీఎస్ తగ్గింపు తర్వాత) చెల్లించాలి. విఫలమైతే ధరావత్తు సొమ్ము డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) విక్రయ ధృవీకరణపత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధ బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, ఆపై అన్నిపన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా ఆథరైజ్డ్ ఆఫీసర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఏ కారణం చెప్పకుండానే ఈ-వేలం విక్రయ ప్రక్రియలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. ఒకవేళ ఇ-వేలం విక్రయాల షెడ్యూల్‌ను షెడ్యూల్ చేసిన విక్రయ తేదీ నుండి 30 రోజులలోపు తదుపరి తేదీకి వాయిదా వేసినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది, ప్రశ్నించడానికి వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. **24.** మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ ఎం.రామకృష్ణమూర్తి (సీపీఎల్), మొబైల్ నం: 9515154512 సంప్రదించవచ్చును. **25.** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, యొక్క నిబంధన 8(6)కు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీ, సమయంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి, రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రచురణ 30 (ముప్పై) రోజులుగా నోటీసుగా భావించవలెను.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 29-12-2024 — **సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ప్రత్యేక సూచనలు/జాగ్రత్తలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ వేయడాన్ని బిడ్డర్లు వారి సొంత శ్రద్ధతో నివారించుకోవాలి. బిడ్డర్‌కు సంబంధించి ఏదైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వంటివి ఉన్నట్లయితే హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/విద్యుత్ సరఫరా బ్యాకప్ వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఇంకా ఏమైనా చేసుకోవాలని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

ఊటుకూరులో సీపీఐ శత వార్షిక వేడుకలు

విశాలాంధ్ర-గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం ఊటుకూరు గ్రామంలో స్థానిక పార్టీ కార్యాలయం భూపేష్ గుప్తా భవన్ ఆవరణలో శనివారం సీపీఐ శత వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద అరుణపతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య ఆవిష్కరించారు. అమరులు రామిశెట్టి వేణుగోపాలరావు, రామిశెట్టి కృష్ణయ్య విగ్రహాలకు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఉప్పలం సాంబశివరావులు పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్‌లో అమరజీవి కేపీ. సారథి విగ్రహానికి షేక్ చిన్న జానీ పుష్పమాల వేశారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద సీపీఐ ఏరియా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో సీపీఐ ఉమ్మడి కృష్ణా జిల్లా పూర్వపు కార్యదర్శి పసుపులేటి వెంకయ్య ప్రసంగిస్తూ పార్టీ ఊటుకూరు గ్రామ శాఖ ఏర్పడి 81 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. ఈ కాలంలో తాలూకాలో, గ్రామంలో జరిగిన జమీందారీ వ్యతిరేక పోరాటాలలో పార్టీ పాత్ర వివరిస్తూ పార్టీ నిర్బంధపు కాలంలో ఈ ప్రాంతం నుండి 21 మంది రాజమండ్రి, కడలూరు జైలులో నిర్బంధింప పద్దారని తెలిపారు. సరిహద్దు తెలంగాణలో నిజాం రాచరిక వ్యవస్థ నిర్మూలనకై సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో ఈ గ్రామం నుండి రామిశెట్టి కృష్ణయ్య కమాండర్‌గా 15 మంది పాల్గొన్నారు. వీరిలో ఎరుకోపాడుకి చెందిన ముగ్గురు నాయకులు కాల్పుల్లో చనిపోయారని క్రూరం మలబార్ ఎస్పీ పళనిఅప్పన్ గంపలగూడెం క్యాంపులో రామిశెట్టి కృష్ణయ్యతో సహా 15 మంది నిర్బంధింపబడి చిత్రహింసలకు గురయ్యారని గుర్తు చేశారు. ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలలో రామిశెట్టి సోదరులు అవిరళ కృషిచేశారని చెప్పారు. ఈ గ్రామాన్ని జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామంగా కేంద్ర ప్రభుత్వ అవార్డులు సాధించారన్నారు. ఈ గ్రామంలో పుట్టిన తానకు పార్టీ తాలూకా, జిల్లా స్థాయి నిర్మాణ బాధ్యతల్లో పని చేసే అదృష్టం కలిగిందన్నారు. సభలో జిల్లా తూము కృష్ణయ్య, సీపీఐ ఏరియా కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా ప్రసంగించారు. అనంతరం పసుపులేటి వెంకయ్యతో సహా షేక్ చిన్న జానీ, సిద్దే వైకుంఠరావు, అనంత లక్ష్మయ్య, ఆర్.సరస్వతి, జిక్కుల గోపాలు, మల్లాది కృష్ణ, మల్లాది వెంకయ్య, మిక్కినేని శంకర్రావు, తెలగారపు సూరయ్య లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో గ్రామ పార్టీ శాఖ తరుపున సత్కరించారు.

ప్రతి విద్యార్థి పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-ఘంటసాల : మండల పరిధిలోని గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్లో గ్రామ ఆరోగ్యశాఖ సిబ్బంది, "రాష్ట్రీయ బాల స్వస్థ్య (ఆరోగ్య) కార్యక్రమం" క్యాంపు నిర్వహించారని హెచ్ఎం వేణుగోపాలరావు తెలిపారు. పాఠశాలలో 6 నుండి 10వ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా పరీక్షించారు, . విద్యార్థుల యొక్క బరువు, ఎత్తు, చెస్ట్ హెడ్ కొలతలు, హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు చేశారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థులను, పుట్టుకతో వచ్చే లోపాలు, 4డిఎస్ ఉన్న వారిని గుర్తించారు. అనారోగ్య లోపాలు ఉన్న పిల్లలను తదుపరి మెరుగైన చికిత్స కోసం, మంచి వైద్యం అందించడం కోసం రిఫరల్ హాస్పిటల్ కు పంపే ఏర్పాటు చేస్తామని వైద్య ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం జె.శ్రీవాణి చెప్పారు. ఆరోగ్య శాఖ సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి.కళ్యాణి, ఆశా వర్కర్లు కె.సుబ్బమ్మ, పి.సునీత, ఎల్.రాణి పాల్గొన్నారు.

ఉత్కంఠగా ప్రైవేట్ స్కూల్స్ క్రీడల

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ డెమొక్రటిక్ అసోసియేషన్ గుడివాడ డివిజన్ అధ్వర్యంలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలను స్టేడియం కమిటీ సంయుక్తా కార్యదర్శి కిలారపు రంగప్రసాద్ 2వ రోజు క్రికెట్, కబ్బడి, పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అర్జా ప్రసాద్, కార్యదర్శి లింగమనేని జగదీష్, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, కృష్ణాజిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కమిటి సభ్యులు నిమ్మగడ్డ శివశంకర్, కొమ్మినేని సాంబశివరావు, బొప్పన విజయ భాస్కర్, రెడ్డి, రష్మీ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మహిళల రక్షణకు ప్రభుత్వం, న్యాయస్థానాలు కల్పించిన హక్కులపై విస్సన్నపేటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తిరువూరు న్యాయమూర్తి మోతీలాల్ చట్టపరంగా మహిళలకు కలిగే హక్కులు, రక్షణ పొందేందుకు రూపొందించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ద్వారా పేద మహిళలకు న్యాయపరమైన తోడ్పాటునందించే దిశగా కల్పించిన ఉచిత న్యాయ సలహాకేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, వెలుగు ఏపీఎం జమలయ్య, న్యాయమూర్తులు పాల్గొన్నారు.

కేవీకేలో స్వచ్ఛత పక్వాడ

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాలలో కేవీకే సమన్వయ కర్త డా. సుధారాణి అధ్యక్షతన స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమాల 16 నుండి 31 వరకు కొనసాగనున్నాయి. మోపిదేవి, వెంకటాపురం, తాడేపల్లి, రావివారిపాలెంలో పరిశుభ్రత, పారిశుధ్యం యొక్క ప్రాముఖ్యత గురించి, శుభ్రమైన అలవాట్లను అలవర్చుకునేలా ప్రజలను పోత్సహించడం జరిగింది, చెత్తా చెదారాలను నిర్మూలించాలన్నారు . ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్ర వేత్తలు డా. వెంకటలక్ష్మి, డా. మంజువాణి, యశ్వంత్, డా. గోపాలస్వామి పాల్గొన్నారు.

సోలార్ పానెల్స్‌తో విద్యుత్ ఆదా

విశాలాంధ్ర-కంచికచర్ల: రూఫ్‌టాప్‌పై సోలార్ ప్యానెల్స్‌ను అమర్చడం ద్వారావిద్యుత్ బిల్లును తగ్గించు కునేందుకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేరకల పాడు సర్పంచ్ మన్నె సాత్విక తెలిపారు.కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలో శనివారం సర్పంచ్ సాత్విక, ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ఆవశ్య కత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సౌర శక్తి నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఒక కోటి ఇళ్లపై సోలార్ ప్యానెల్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టు కుందన్నారు.ఇది మధ్యతరగతి, పేద కుటుంబాల విద్యుత్ ఖర్చును తగ్గించడంతో పాటు అవసరాలలో వారిని స్వయం సమృద్ధిగా చేస్తుంద న్నారు. రూఫ్ టాప్‌పై సోలార్ ప్యానెల్స్ ను అమర్చడం వల్ల ఆయా కుటుంబా లు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా పొందగలు గుతారన్నారు. గ్రామంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా సౌర ఫలకాలు అందజేస్తుందని ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సర్పంచ్ మన్నె సాత్విక తెలిపారు. ఈ కార్యక్రమాలో కంచిక చర్ల మండల లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, గ్రామ లైన్ మెన్ సత్యనారాయ ణ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీవన భృతి ఇప్పించండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నవమాసాలు మోసి కని పెంచి ఉన్నత చదువులు చదివించి అమెరికా పంపించిన తరువాత తనను పట్టించుకోకుండా తన ఆస్తిని కూడా కాజేసి తనను నిరాశ్రయులను చయాలని చూస్తున్నారని ప్రభుత్వం తక్షణం స్పందించి జీవన భృతి కల్పించడంతోపాటు తన జీవితానికి భరోసా కల్పించాలని గన్నవరంకు చెందిన గరిమెళ్ళ సత్యనాగ కుమారి వేడుకుంది. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన భర్త మరణ అనంతరము కొడుకు వెంకట ఫణీంద్ర చౌదరి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ఉన్నత చదువులు చదివిస్తే విదేశాలకు పంపిస్తే చదువు అనంతరం తనను నిరాశ్రయులని చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తన ఆదరణ నిమిత్తం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా కొడుకు నుంచి జీవన నిమిత్తం తమ వైద్య ఖర్చులు తదితరల నిమిత్తం రూ.6 లక్షలు ఆమె బ్యాంకు ఖాతాకి డిపాజిట్ చేయాలని అదేవిధంగా తన పేర మీద ఉన్న ఇంటిని తనకు తెలియకుండా విక్రయించరాదని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇప్పటివరకు తన కొడుకు తన బాగోగులు పట్టించుకోవడంలేదని తెలిపింది. ప్రభుత్వము తక్షణమే స్పందించి అన్ని విధాలా నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

'ముద్రాభినయం' గ్రంథం ఆవిష్కరణ

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కీర్తిశేషులు ఏలేశ్వరపునాగేశ్వరశర్మ మనవరాలు నాట్యాచారిణి ఏలేశ్వరపుశర్వాణిరచించిన "శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి గారిముద్రాభినయం "పుస్తకాన్ని కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల వేడుకలలో భాగంగా శనివారం కళాకారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్యాచార్యులు కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, నాట్య కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య అధ్యాపకురాలువనజ ఉదయ్, డాక్టర్ పసుమర్తి వెంకటేశ్వర శర్మ, వేదాంతం వెంకట రామ రాఘవయ్య (అమెరికా), ఏలేశ్వరపు చలపతి శాస్త్రి (తండ్రి) తదితరులు పాల్గొని గ్రంథకర్త శర్వాణిని అభినందించారు

నేడు స్థూపావిష్కరణ

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 50 అడుగుల కూచిపూడి పతాక స్థూపం ఆదివారంఆవిష్కరించ నున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు తెలిపారు. దేశ విదేశాలలోని పలు ప్రాంతాలనుంచి తరలివచ్చిన నాట్యాచార్యులు కళాకారుల సమక్షంలో అలనాటి నాట్యాచార్యులు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వేదాంతం పార్వతీశం ఆలోచనలతోరూపుదిద్దుకొన్న దీనిని ఆయన శిష్యులైనచిత్రకారులు భాగవతులరామకృష్ణశర్మ కుంచెనుంచిజాలువారిన ఈపతాకం స్వర్ణోత్సవాల సందర్భంగా ఆవిష్కరిస్తున్నారు.

సమాజ మార్పు కోసం మావోయిజాన్ని ఆయుధంగా ఉపయోగించాలి



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రస్తుత సమాజంలో ఉన్న అసమానతలు మార్పుకు మావోయిజాన్ని ఆయుధంగా ఉపయోగించుకోవాలని హైకోర్టు అడ్వకేట్ పృధ్వీరాజ్ అన్నారు. మార్క్సిస్ట్ 131వ జయంతిని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఒక సమావేశం నిర్వహించారు. ప్రధాన వ్యక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ రూపొందించిన సైద్ధాంతిక సిద్ధాంతాన్ని పునాదిగా చేసుకుని చైనా దేశాన్ని నూతన ప్రజాస్వామిక, సాంస్కృతిక విప్లవాన్ని విజయవంతం చేశాడని అన్నారు. మావో చైనా కమ్యూనిస్టు పార్టీలో మైనార్టీ అభిప్రాయమైన తన అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్ర కొత్త ప్రజాస్వాగత సూత్రాలు కనుగుణంగా సైద్ధాంతిక పోరాటం చేసి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో రైతాంగాన్ని శ్రామిక వర్గాన్ని ఐక్యంగా ముందుకు నడిపించాడు. మన దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బలహీన పడవచ్చు, అధికారంలోకి రావచ్చు, కానీ శ్రామికవర్గ పాలన జరపలేదని రుజువైంది. ఈ సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం రామకృష్ణ, యు. గనిరాజు, టి. ప్రకాష్, నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేకిస్తూ ప్రజలను ప్రతిఘటన పోరాటాలకు వైపుకు చైతన్యం చేయాలని కోరారు. ఈ సభ ప్రారంభం ముందుగా అమరవీరులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమం ఎన్ వి. కృష్ణ అధ్యక్షతన జరగగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు నాగరాజు, పోలయ్య, రాజశేఖర్, రెడ్డి శ్రీను కనకరావు, రవీంద్ర, మిరావలి తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి భీమా శంకర్, శ్రీను పాడిన విప్లవ గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి.

ఏకసభ్య కమిషనర్ ను కలిసిన రెల్లి కుల సంఘం

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం రెల్లి కుల సంఘం ఆధ్వర్యంలో గౌరవ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాని శనివారం స్థానిక జడ్పీ కన్వెన్షన్ హాల్లో రెల్లి కుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సంఘం సభ్యులు యర్రంశెట్టి ఈశ్వరరావు యర్రంశెట్టి రాజేష్, కరపాటి స్వామి, భూపతి శివ యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, వద్దాది నరేంద్ర, బంగారు అన్నవరం, దళాయి దుర్గ, పాండు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

రెవెన్యూ సదస్సుకు స్పందన

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని అన్నపర్రు గ్రామంలో తహశీల్దార్ పి.శంకర బాబు శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజలు భూ సమస్యలపై 31 అర్జీలను అధికారులకు అందజేశారు. అర్జీలను పరిశీలించి పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా, ఆర్ఐ సాహితి మోహన్, దేవాదాయ, రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు జాతీయ అవార్డులు

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక పీఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్యకు రెండు జాతీయ అవార్డులు దక్కిన మీదట శనివారం కళాశాల యాజమాన్యం కమిటీ సభ్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలలో ఎంసీఏ డిపార్ట్‌మెంట్ శాఖాధిపతిగా కూడా విధులు నిర్వర్తిస్తున్న వీర రాఘవయ్యకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, క్వాంటం క్రిప్టోగ్రఫీ రీసెర్చ్ అప్లికేషన్స్‌కి సంబంధించి నేషనల్, ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ప్రచురించిన పరిశోధనా పత్రాలకు 2024వ సంవత్సరానికి గాను వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఐఎస్ఒ సర్టిఫైడ్ ఆర్గనైజేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన వెల్ రెడ్ ఫౌండేషన్ వారు స్వామి వివేకానంద ప్రైడ్ ఎచీవర్స్ అవార్డు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డులు దక్కినట్లు వీర రాఘవయ్య తెలిపారు.

ముగిసిన ఆధార్ క్యాంపులు

విశాలాంధ్ర-తుళ్లూరు : మూడు రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులు శనివారంతో ముగిశాయి. క్యాంపులో 220 ఆధార్ కార్డులకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శిల్పా తెలిపారు.

నేడు ఆరోగ్య సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవగాహన సంస్థ గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభలలో భాగంగా ఈ నెల 29 ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'కీళ్ళు, కండరాల వ్యాధులు'పై ఆరోగ్య సభ జరగనుందని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆరోగ్య సభకు సీనియర్ రుమటాలజిస్ట్ డాక్టర్ వివి దీపిక పొన్నూరు ప్రధాన వక్తగా పాల్గొంటారని, ఈ సందర్భంగా అన్ని రకాల ఆర్థరైటీస్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, బోలు ఎముకల వ్యాధి, ఆస్టియో ఆర్థరైటీస్, గౌట్, వెన్ను, నడుంనొప్పులు, మస్కులో స్కెలెటల్ వ్యవస్థకు సంబందించిన సమస్యలు, వ్యాధుల గురించి అవగాహన కలుగజేస్తారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్య సభను సద్వినియోగం చేసుకోవాలని కొండా శివరామిరెడ్డి వెల్లడించారు.

డీజీపీని కలిసిన బీజేపీ బృందం

విశాలాంధ్ర-మంగళగిరి : డీజీపీ కార్యాలయంలో తిరుమల పరకామణి కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని తిరుమల పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ పాతూరు నాగభూషణం, రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాష్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీలు మంగళగిరి డీజీపీ కార్యాలయంలో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పరకామణిలో దొంగతనం చేస్తున్న రవికుమార్ అనే వ్యక్తిని విజిలెన్స్ అధికారులు పట్టుకోవటం అభినందనీయం. కానీ డబ్బు రికవరీ చేయకుండా పోలీసులు కొంతమంది బోర్డ్ మెంబెర్స్ కాపాడారని ఆరోపించారు. వాటాల కోసం కొంతమంది గజదొంగలు ప్లాన్ వేశారని, ఈ విషయంలో ట్రిబుల్‌ఆర్‌లు ఉన్నారు. త్వరలోనే వారి పేర్లు బయటపెడతామన్నారు.

జీజీహెచ్‌లో 'టైం బ్యాంక్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 'టైం బ్యాంక్' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి పేర్కొన్నారు. హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నందు ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ చేస్తున్న 16 మంది విద్యార్థులు మొట్ట మొదటిసారిగా ఈ 'టైం బ్యాంక్' కార్యక్రమంలో వారి పేరు నమోదు చేసుకున్నారని, దీంతో 90 గంటల పాటు జీజీహెచ్‌లోని వివిధ విభాగాల్లో వారు వలంటీర్లుగా సేవలు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇతర కాలేజీల నుంచి కూడా విద్యార్థులు ఈ టైం బ్యాంకింగ్‌లో వారి సమయాన్ని రిజిస్టర్ చేసుకుని మరో ఏదైనా సందర్భంలో వారికి ఆసుపత్రి సేవలు కావలసినప్పుడు వారు ఇదే విధంగా వేరే విద్యార్థుల నుండి సేవలు పొందే వెసులుబాటు చేయబడిందన్నారు. ఈ టైం బ్యాంకు కార్యక్రమం నందు పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా జారీ చేస్తారని ఆయన చెప్పారు.

లోకం వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : శ్రీతెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, గాయకుడు, నటుడు లోకం వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి అరసం తెనాలి అధ్యక్షులు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించారు. సభా ప్రారంభానికి ముందు పట్టణంలో లోకం వెంకటేశ్వరరావు చిత్రపటంతో ప్రదర్శన నిర్వహించారు. బుద్ధభూమి సంపాదకులు, అరసం రాష్ట్ర నాయకులు గోలి సీతారామయ్య మాట్లాడుతూ లోకం జీవితాంతం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో పోరాటాలలో నిర్విరామంగా పాల్గొని పేదప్రజల కోసం కృషి చేశారని చెప్పారు. బలహీన వర్గాలు దళితులు ఆదివాసీల కోసం పోరాడి మనుషులంతా ఒక్కటే అనే నినాదాన్ని చాటారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో సంపూర్ణ స్వాతంత్ర ప్రకటన చేయించింది కమ్యూనిస్టులేనన్నారు. ఎర్రజెండా నీడలో రైతులు, కూలీలు ఒక్కటై అనేక హక్కులు సాధించుకున్నారని వివరించారు. కమ్యూనిస్టుల త్యాగం ఎవరూ వెలకట్టలేనిదన్నారు. ప్రజా కళాకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన పోరాటాలు చిరస్మరణీయమన్నారు. సభలో రచయిత ముత్తెవి రవీంద్రనాథ్, డాక్టర్ వేమూరు శేషగిరిరావు, సిపిఐ యంఎల్ నాయకులు ఎన్.మూర్తి, ఐపిటిఎ కార్యదర్శి గని, సిపియం నాయకులు కొల్లిపర బాబూప్రసాద్, కనపర్తి కృపాదాస్, రాందేవ్, నరసింహ, బొల్లిముంత కృష్ణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమాన్ని లోకం శతజయంతి సాంస్కృతిక ఉత్సవ నిర్వహకుడు లోకం భాస్కరరావు, లోకం శ్యామసుందరరావు, బండి సత్యవాణిలు పర్యవేక్షించారు.

30న మంగళగిరిలో జాబ్ డ్రైవ్

విశాలాంధ్ర-మంగళగిరి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన మంగళగిరి పట్టణంలో జాబ్ మేళ నిర్వహిస్తున్నారు. గణపతినగర్‌లో ఉన్నటువంటి వీజే డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి జాబ్ డ్రైవ్ కార్యక్రమం జరుగనుంది. మంగళగిరి నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. https://tinyurt.com/jobmela-naipunyam లింక్ క్లిక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం షేక్ మహమ్మద్ రఫీ 8886065546, జీవీఎస్ శివకుమార్ 8074597926 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మంగళగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి జాబ్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

విశాలాంధ్ర-దాచేపల్లి : నెలాఖరు కావడంతో ఆదివారం అయినప్పటికీ నారాయణపురం కార్యాలయంలో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వినియోగదారులను కోరారు.

రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని, దేశాన్ని సమస్యల సుడిగుండం నుండి గట్టెక్కించిన గొప్ప మేధావి అని రాజ్యాంగ చరచ వేదిక కార్యదర్శి అవధానుల హరి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ కార్యక్రమం జరిగింది. అవధానుల హరి మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్ సారథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ మరింతగా పరుగులు పెట్టిందని, మన దేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింద న్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, సమాచార హక్కు, విద్యా హక్కు వంటి చారిత్రాత్మక చట్టాలు రావడంలో మన్మోహన్ సింగ్ కృషే ప్రధానమన్నారు. విద్యావేత్త ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ నిజాయితీకి మచ్చలేని వ్యక్తిత్వానికి ప్రతీక మన్మోహన్ సింగ్ అని, ప్రజా జీవితంలో నాయకులు పాటించాల్సిన విలువలకు ఆయన బెంచ్ మార్క్‌గా నిలిచారన్నారు. గాంధేయవాది అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ అంతుపట్టని మన్మోహన్ ఆలోచనల లోతు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిందన్నారు. నివాళులర్పించిన వారిలో సదాశివం, మల్లేశ్వరరావు, వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

తంగెళ్ల శేషంరాజుకు ఘన నివాళి

విశాలాంధ్ర-తెనాలి : సేవారత్న, ప్రజా సేవకుడు తంగెళ్ళ శేషంరాజు పట్టణంలో రాష్ట్రంలో పేద బలహీన వర్గాలకి జీవితాంతం ఎనలేని కృషి చేశారని ఆయన బాటలో నేటి తరం పయనిస్తే బడుగు బలహీన వర్గాల వారు సుఖ శాంతులతో మెలగుతారని రాష్ట్ర బిసి నాయకులు కేశన శంకరరావు చెప్పారు. తెనాలి రామలింగేశ్వరపేట రాజుల కాలనీలో శ్రీసత్యసాయిబాబా మందిరం వద్ద జరిగిన శేషంరాజు 7వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా బిసి కులాలకు రాష్ట్రవ్యాప్తంగా భట్రాజు సంఘీయులకు ఎనలేని సేవలందించారన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో, ఇళ్లు నిర్మించడంలో ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భట్రాజు సంఘాల ఫెడరేషన్ ఏర్పాటు చేసి గల్లి నుండి ఢిల్లీ వరకు ఆనాటి ప్రధానులు ఇందిరాగాంధీ, పివి నరసింహారావులతో మాట్లాడి ఆ సంఘాల పురోభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయులు శేషం రాజు అన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని చెప్పారు. తెనాలి భట్రాజు సంఘాల అధ్యక్షులు లోలబట్టు గంగరాజు మాట్లాడుతూ మేమందరం ఆయన ఆశయ సాధనకోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికంగా ఆయన నిర్మించిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మందిరం పురోభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భట్రాజులందరూ ఆయనకు రుణపడి ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో కూరపాటి కొండంరాజు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, రఘునాదేశ్వరరాజు, సత్యనారాయణ రాజు, సీతారామరాజు, తంగెళ్ళ అనూరాధ రమాదేవి, విజయలక్ష్మీ, అన్నపూర్ణ, గిరిజాదేవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు స్కాలర్‌షిప్‌ల ప్రధానోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 'కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్-గుంటూరు', 'కృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్(కేఈపీఏ)-తెనాలి' సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదిన చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 341 మంది పేద విద్యార్థులకు రూ.16 లక్షలు ఉపకార వేతనాలుగా పంపిణీ చేయనున్నారు. ఇందులో రూ.3 లక్షలు తులసి సీడ్స్ వారు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్ ద్వారా 60 మంది ప్రతిభ గల పేద విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమౌతుందని చెప్పారు. ముఖ్య అతిథిగా తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామ చంద్ర ప్రభు హాజరై వితరణ చేయనున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర తెలియజేశారు.

కలుపు నివారణ మందు పిచికారి

విశాలాంధ్ర-తాడేపల్లి : సమాజ శ్రేయస్సు కోసం ఎప్పుడూ ముందుండే జెఎస్ఎన్ అమ్మ ఫౌండేషన్ మరోసారి ప్రజా సేవ కోసం ముందుకొచ్చింది. రైతులు, స్థానికుల ఇబ్బందులు గమనించి, వారి విజ్ఞప్తి మేరకు సుమారు 3 కిలో మీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ చేయించిన చోట మళ్ళీ కలుపు మొక్కలు, గడ్డి పెరగకుండా నివారణ మందు పిచికారీ చేయించింది. గ్రామంలోని హరిజన వాడ కరకట్ట ప్రాంతం, సాయి నగర్ కరకట్ట ఏరియా, హిందూ శ్మశాన వాటిక తదితర ప్రాంతాల్లో శనివారం ఈ పనులు చేపట్టారు. స్థానికులు, గ్రామస్తులు ఫౌండేషన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్న శ్రీనివాసరావు, యువ నాయకులు రాయపూడి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : హిందూ ధర్మంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని గుంటూరు హిందూ ధర్మ ప్రచార సమితి మెంబర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం పెనుమాక సూర్య దేవాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రతిఒక్కరూ హిందూ ధర్మాన్ని ద్వేషించే విధంగా మాట్లాడుతున్నారని ఏదో లబ్ధి పొందాలని గొప్పగా ఫీలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గుంటూరు నగర అధ్యక్షులు కాలిశెట్టి కోటేశ్వరరావు, హరి హర రాయలు, కంచిబోతల హర్షవర్ధన్, లక్ష్మి రామానుజదాశి, అడపా ఫణీంద్ర, శబ్బు నాథ్, కలిశెట్టి కోటేశ్వరరావు, ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : పెనుమాకలో శనివారం సాయంత్రం 68వ త్రోబాల్ అండర్-17 బాలబాలికల ఛాంపియన్‌షిప్ పోటీలను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లి మండలం పెనుమాకలో అట్టహాసంగా ప్రారంభమైన 68వ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ త్రోబాల్ అండర్-17 బాలబాలికల ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రారంభించారు. ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు నిలిచాయి. క్రీడాకారులను ఉద్దేశించి శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కోళ్ల శేషు, తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు కల్లం రాజశేఖర్ రెడ్డి, పెనుమాక గ్రామ అధ్యక్షులు పాలెపు వీరేంద్రనాథ్(బాబి) పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అబద్ధాల బ్రహ్మనాయుడు కళ్లకు వాస్తవాలు కనపడవు: మక్కెన

విశాలాంధ్ర - వినుకొండ : అబద్ధాలు, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే బొల్లా బ్రహ్మనాయుడికి వాస్తవాలు కనిపించకపోవడంలో వింతేమీ లేదని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు మక్కెన మల్లికార్జునరావు ఎద్దేవా చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచింది, భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, రౌడీయిజం చేసిందెవరో నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసని అగ్రహించారు. విద్యుత్ ఛార్జీల పెంపు పేరిట మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పెట్టిన ప్రెస్‌మీట్‌కు, ధర్నాకు కౌంటర్‌గా శనివారం వినుకొండలో మక్కెన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాళ్లు చెబుతున్నట్లు వినుకొండలో శాంతిభద్రతలు లేకుంటే బొల్లా వినుకొండ అడుగు పెట్టగలిగే వారా? నిరసన దీక్షలు చేసుకోగలిగేవారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిన విషయం మరిచిపోతే ఎలా అని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఛార్జీల పెంపుపైనా అప్పుడే నిర్ణయం తీసుకుని ఎన్నికల కారణంగా వాయిదా వేసి ఓడిపోయాక ధర్నాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. పైగా ఎన్నికలైన 6 మసాలాకు బొల్లాకు వినుకొండ గుర్తుకు రావడాన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. పింఛన్లు పెంచింది, గుంతలు పూడ్చుతున్నది, పోలవరం, అమరావతి తిరిగి ప్రారంభమైనది బొల్లా కంటికి కనిపించడం లేదా అని చురకలు వేశారు. త్వరలోనే టిడ్కో ఇళ్లు కూడా పూర్తిచేసి పేదలకు ఇవ్వబోతున్నామన్నారు. బొల్లా హయాంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద తెలుగుదేశం కార్యకర్తల తలకాయలు పగులకొట్టారని, నాటి గాయాల మచ్చలు ఇప్పటికీ పోలేదన్నారు. నియోజకవర్గంలో బొల్లాకు వల్లభ డెయిరీ, స్థిరాస్తి వ్యాపారాలు ఉన్నాయని, వాటి జోలికి ఎవరైనా వెళ్లారా అని ప్రశ్నించారు. రాయితీలు తీసుకుంటూ చక్కగా వ్యాపారాలు చేసుకుంటునే మళ్లీ ప్రభుత్వం, చీఫ్ విప్ జీవీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సీనియర్ న్యాయవాది, బీసీ నాయకులు పి.సైదారావు మాట్లాడుతూ. ఎంతో రాజకీయ చైతన్యం పొందిన ప్రజలు వైసీపీని గద్దె దింపి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి విద్యుత్ చార్జీలపై ధర్నా చేసే అర్హత లేదని, విద్యుత్ చార్జీలు పెంపు వైసిపి హయాంలోనే అగ్రిమెంట్ జరిగాయి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు చేసి ఫలితం లేక పోరుబాటంటూ బయటకు వస్తున్నారని సైదారావు అన్నారు. ఇక టిడిపి హయాంలోనే వినుకొండ పైకి ఘాట్ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని, అయితే ప్రభుత్వ మారడంతో ఎమ్మెల్యేగా వచ్చిన బొల్లా బ్రహ్మనాయుడు విరాళాలు ఏమి అక్కర్లేదు అంతా నేనే పూర్తి చేస్తాను అంటూ అరకొరగా పనులు చేసి ఉపాధి హామీ నిధులు బొల్లా భూముల చుట్టూ సిమెంట్ రోడ్లు వేసుకున్నది ప్రత్యక్షంగా కనబడుతున్నదన్నారు. వినుకొండ ఘాట్ రోడ్డు పనులు, ఎన్ఎస్పి స్థలంలో ప్రజా ప్రయోజనాల భవన నిర్మాణాలు ఇంకా తలపెట్టిన అభివృద్ధి పనులు ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు త్వరితగతిన పూర్తి చేస్తారని సైదారావు అన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణం అధ్యక్షులు పి.అయూబ్ ఖాన్, నన్నేసా పాల్గొన్నారు.

31న పెన్షన్ల పంపిణీపై సూచనలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ శివప్రసాద్ అధ్యక్షతన ఈ నెల 31న జరిగే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకుని 31వ తేదీ తెల్లవారుజామున 5:30 గంటల కల్లా అన్ని క్లస్టర్లలో పెన్షన్లు పంపిణీ జరగాలన్నారు. పెన్షన్లు పంపిణీ సమయంలో పెన్షన్ పంపిణీదారులకు సెలవులు ఇవ్వబడవన్నారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పల్నాడు జిల్లాకు వస్తున్నారని, అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆ రోజే నూరు శాతం పంపిణీకీ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పీహెచ్ సత్యప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామాపురంలో వ్యక్తి అదృశ్యం



విశాలాంధ్ర-దాచేపల్లి : కృష్ణా నది తీరానున్న రామాపురం నుంచి వీరమళ్ళ రాంబాబు అనే వ్యక్తి కనిపించడం లేదు. గురజాలకు చెందిన ఈ వ్యక్తి ఈ నెల 26న రామాపురం వచ్చాడు. ఇక్కడకు వచ్చిన ఈ వ్యక్తి ఆ రోజు నుంచి అదృశ్యమయ్యాడు. వెతికినా కనిపించకపోవడంతో ఆయన భార్య సులోచన శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సౌందర్ రాజన్ చెప్పారు.

వాసవీ సేవా సమితి క్యాలెండర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లా వాసవీ సేవా సమితి సమాఖ్యకు చెందిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను శనివారం ఆర్య వైశ్య సంఘీయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, జిల్లా వాసవీ సేవా సమితి అధ్యక్షుడు గరిణే పుల్లారావు, చీఫ్ ఆర్గనైజర్ పెనుగొండ అమృత లింగేశ్వరరావు, పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ మాజీ అధ్యక్షుడు కనిగిరి విశ్వనాథం, నాయకులు కామిశెట్టి గురుమూర్తి, ఓబులుశెట్టి నాగేశ్వరరావు, పోలూరి శ్రీనివాసరావు, కజ్జం గురవయ్య, పిడేల కృష్ణమూర్తి, పిడేల అమరలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి : వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు తగరం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 700 మంది విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్ అందజేశారు. కేసానపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, దాచేపల్లిలోని ఆదర్శ పాఠశాల, జ్యోతిరావు పూలే బీసీ బాలుర పాఠశాల సహా వివిధ గ్రామాల్లో ఉన్న పది ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావుతో పాటు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా గురజాల మండలంలో ఉన్న 9 ప్రభుత్వ పాఠశాలల్లో కూడా 600 మంది విద్యార్థులకు సోమవారం ఈ స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్ తెలిపారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాచర్ల మ్యాక్సివిజన్ కంటి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ పి.శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యాక్సివిజన్ హస్పిటల్ వైద్యులు మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సచివాలయ ఉద్యోగులకు కంటి తనిఖీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఒక కుటుంబంలో నలుగురు సభ్యుల వరకు ఉచిత సంప్రదింపులు 10 శాతం ఆప్టికల్స్‌పై తగ్గింపు ప్రత్యేక హక్కు కార్డును అందజేశారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ

విశాలాంధ్ర-బొల్లాపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలని, అలాగే డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. సంవత్సరాంత తనిఖీలో భాగంగా శనివారం వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల పరిధిలో గల బండ్లమోటు పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ కార్యక్రమంలో భాగంగా బండ్లమోటు పోలీస్ స్టేషన్ క్రైమ్ రికార్డులను, కేసుల సీడీ ఫైల్స్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ ఎస్ఐకి పలు ఆదేశాలు జారీ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మీతో మేము' కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన వర్టికల్ టెలివిజన్ ద్వారా బొల్లాపల్లి మండల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇటీవల జోరుగా సాగుతున్న సైబర్ నేరాలు పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమాయక ప్రజలను బ్లాక్‌మెయిల్ చేయడం ద్వారా, ఆశలు రేకెత్తించడం ద్వారా ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ మోసాలు చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. గుర్తుతెలియని నెంబర్ల నుంచి వచ్చిన లింకులను ఓపెన్ చేయవద్దని పోలీస్ స్టేషన్ నుంచి లేదా కోర్టు నుంచి లేదా సైబర్ పోలీసు కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నట్లు అబద్ధాలు చెప్పే వారికి ఎవరు కూడా నగదు చెల్లించవద్దని అటువంటి ఫోన్ కాల్ వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండలంలో ప్రజలు అల్లర్లకు పాల్పడకుండా సామరస్యంతో కలిసిమెలిసి జీవించాలని, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు.

మెప్మా ఆధ్వర్యంలో జీవనోపాధి అవకాశాలు

విశాలాంధ్ర-దాచేపల్లి : చేతి పనిలో (మెకానిజం) నైపుణ్యం కలిగిన వారికి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు మెప్మా టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ సయ్యద్ జానీబాషా ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో పని చేస్తున్న ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఏసీ, టీవీ, గీజరు, వాషింగ్ మిషన్, రిఫ్రిజిరేటర్ల రిపేర్లు, పెయింటర్లు, ఆడ, మగ బ్యూటీషియన్లు తమ పేర్లను ఈ నెల 30 లోపు నడికూడి ఒకటో సచివాలయంలోని మెప్మా కార్యాలయంలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారంతా రేషన్, ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్సు కాపీలు తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు 8179216310 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

ఘనంగా శ్రీ శంకర భాష్య పారాయణం

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలో శ్రీ శృంగేరి శంకరమఠంలో శ్రీ శంకర భాష్య పారాయణ అంజలి సందర్భంగా ప్రత్యేక పూజలు, శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాలలో పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కపలవాయి విజయ్ కుమార్, శంకరానందగిరి స్వామీజీ, సయ్యద్ జిలాని, లామ్ కోటేశ్వరరావు, జుజ్జూరి పుల్లారావు, బత్తుల మురళి, చేగు వెంకటేశ్వర్లరావు, వెలుగూరి సాంబశివరావు, ఆలయ మేనేజర్ నాగరాజు, బొలిశెట్టి రామ్మోహనరావు, కూకుట్ల కృష్ణారావు, ఆలయ ప్రధాన అర్చకులు గోపాల్ అనేక మంది స్వామీజీలు, వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-యడ్లపాడు : న్యూఢిల్లీకి చెందిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, అమరావతికి చెందిన రాష్ట్ర న్యాయ సేవా సంస్థ, గుంటూరు జిల్లా న్యాయ సేవాధికా సంస్థల ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం యడ్లపాడు టీటీడీ కళ్యాణ మండపంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విధాన్ సే సమాధాన్(చట్టం ద్వారా పరిష్కారం) విషయాలపై న్యాయమూర్తి నరేందర్ రెడ్డి పలు విషయాలపై అవగాహన కల్పించారు. పురుషులతోపాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఉందని సమానత్వ చట్టం 2005 గురించి వివరించారు. రిసోర్స్‌పర్సన్ కాళిదాసు సమాన పనికి సమాన వేతనం మహిళలకు కూడా సమాన వేతనం ఇవ్వాలని సూచించారు. ఫోక్సో చట్టం, నేరాలు నుంచి పిల్లలను రక్షించే విధానం, రిసోర్స్ పర్సన్ ఎస్‌బీవీ జాన్సీ గృహహింస చట్టం గురించి, గర్భస్థ శిశులింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా చట్టం గురించి వివరించారు. సలహాలు కావాలంటే మండల న్యాయ సేవాధికార సంస్థ చిలకలూరిపేట వారిని సంప్రదించగలరని, ఉచిత న్యాయ సహాయం కూడా పొందవచ్చునని జడ్జి తెలిపారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు ఆదినారాయణ, ఎంపీడీఓ హేమలత, యడ్లపాడు ఎస్సై బాలకృష్ణ, న్యాయవాదులు, మహిళలు హాజరయ్యారు.

తాగునీటిని వృధా చేయరాదు

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో పబ్లిక్ తాగునీటి కుళాయిలపై శనివారం మున్సిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ దృష్టి పెట్టారు. పలు ప్రాంతాలలో కుళాయిల నీరు వృధాగా పోవడం గమనించిన ఆయన ఆయా ప్రాంత ప్రజలను ప్రశ్నిస్తూ తమ సిబ్బందికి కూడా తగు సూచనలు చేశారు.

తాగునీరు సరఫరా వేళలు తెలుపుతూ ప్రజలు తాగునీరు పట్టుకోగానే నీటి సరఫరా ఆపివేయాలని మున్సిపల్ అధికారులను సిబ్బందిని కోరారు. గతంలో తాగునీటి సమస్య ఉండేదని, నేడు ఏ ప్రాంతంలో కూడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని, అయితే తాగునీటిని సద్వినియోగం చేసు కోవడంలో ప్రజలు అశ్రద్ధ చూపుతున్నారని కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ఇక నుంచి అయినా తాగునీరు సక్రమంగా అవసరానికి వాడుకోవాలన్నారు.

రెవెన్యూ సదస్సుకు 3 అర్జీలు

విశాలాంధ్ర-దుర్గి : రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ కోరారు. మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో శనివారం తహశీల్దార్ అధ్వార్యాన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుంచి 3 అర్జీలు వచ్చాయని, అవి 1 భూమి సర్వే కొలతలు కోసం, 1 పాసుపుస్తకాలు కోసం, మరొకటి స్కూల్లో తరగతి గది స్థలం కోసం అర్జీలు అందజేసినట్లు ఆయన తెలిపారు. వీఆర్వో ఎస్.కోటేశ్వరరావు, మాజీ సర్పంచులు పాలవాయి బ్రహ్మనందరెడ్డి, గురవయ్య, బూసాని నాగరాజు, సెక్రటరీ కొండలరావు, రైతులు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంతో పాటు ప్రత్యేక బడ్జెట్ సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు హాజరుకావాలని కోరారు.

నేడు వాటర్ ట్యాంక్ ప్రారంభం

విశాలాంధ్ర-తుళ్లూరు : మండలంలోని మందడం టిడ్కో గృహ సముదాయాల వద్ద ఎన్టీఆర్ సుజల తాగునీటి పథకం వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించనున్నారు. నూతక్కి నాగ కిషోర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు 6వ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ మీట్ శనివారం జరిగాయని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు షేక్.లాల్ వజీర్ పేర్కొన్నారు. ఈ మీట్‌కు 607 మంది మహిళాలు, పురుషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం, 5 కి.మీ పరుగు పందెం, 1500 మీటర్లు, 800 మీటర్లు, 200 మీటర్లు, 110హెచ్ పరుగు పందెం, డిస్కస్ పోటీలు జరిగాయి. ఈ మీట్‌కు స్థానిక ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి రోజూ ఆటలలో పాల్గొనటం వల్ల శరీర ధారుడ్యం పెంపొందటంతో పాటు మానసిక ఆనందం కలుగుతుందన్నారు.

శివాలయంలో త్రయోదశి పూజలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో కొలువైన శ్రీ బాల త్రిపుర సుందరీ సమేత శ్రీ శంకర స్వామి (శివాలయం) ఆలయంలో శనివారం శని త్రయోదశి పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి పేటేటి వేములబాబు శర్మ స్వామివారిని, అమ్మవారిని ప్రత్యేకంగా, అందంగా అలంకరించి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్దకు వచ్చిన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉద్యోగికి ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-దాచేపల్లి : తపాలా కార్యాలయంలో బీట్ వన్ నారాయణ పురానికి ఆరేళ్ల నుంచి డాక్ సేవక్‌గా విధులు నిర్వహిస్తున్న కనపర్తి ఆంజనేయులుకు పదోన్నతి లభించింది. దాంతో దిల్లీ ఈస్ట్ పోస్టు మెన్‌గా వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక ఎస్పీఎం ఈదా అంకిరెడ్డి, కార్యాలయ సిబ్బంది కలిసి ఆంజనేయులును ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో బీపీఎంలు, ఏబీపీఎంలు, పోస్టల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.149/2022/ఎ2 తేది: 28-12-2024

టెండర్ కమ్ బహిరంగ వేలం నోటీసు

చిలకలూరిపేట పురపాలకసంఘమునకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు అయినటువంటి శ్రీ ప్రకాశం బిల్డింగ్-2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.18, 19 మరియు 22 (జనరల్ కేటగిరీ), శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 15 (జనరల్ కేటగిరి), IDSMT-B BLOCK (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ దక్షిణం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 16 మరియు 18 (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ ఉత్తరం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.4, 7, 9, 10, మరియు 11 (జనరల్ కేటగిరి), శ్రీ వద్దే నాగేశ్వరరావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.1 మరియు 8 (జనరల్ కేటగిరి), శ్రీ సోమేపల్లి సాంబయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.6 (D) (జనరల్ కేటగిరి) శ్రీ బింగి రామూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.7, 8, మరియు 9 (SC కేటగిరి) 11 (ST కేటగిరి) 10 మరియు 12 (జనరల్ కేటగిరి), శ్రీ కాసు వెంగళరెడ్డి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.6లకు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును.

కావున సదరు షాపురూములను స్వాధీనం చేసిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు గుత్తహక్కులను కల్పించుటకు గాను ది. 04-01-2024 అనగా శనివారం ఉదయం 11.00 గంటలకు పురపాలకసంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమీషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని షాపురూముల టెండర్ కమ్ బహిరంగ వేలంపాటలు నిర్వహించబడును.

గమనిక: మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

కమీషనరు
చిలకలూరిపేట పురపాలకసంఘం

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నరసరావుపేట : స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'బాల్య వివాహాల నిర్మూలన'పై అవగాహనా సదస్సు జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు వ్యాస రచన పోటీలను కూడా నిర్వహించామన్నారు. ఈ సదస్సుకు గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ మెంబర్ 'కాంచన' ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాల్య వివా హాల గురించి విద్యార్థి దశలోనే తెలుసుకోవడం ఎంతో అవసరమని, వివాహం అవ్వాలంటే భారత రాజ్యాంగం ప్రకారం స్త్రీ అయితే 18, పురు షుడు అయితే 21 సంవత్సరాలు నిండిన వారు అర్హులని తెలియజే శారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మస్తాన్ షరీఫ్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సుల ద్వారా బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు, అనేక మందికి ఈ బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను నివారించ వచ్చునని పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ హెచ్ గంగాధరరావు మాట్లా డుతూ ఈ బాల్య వివాహాల నిర్మూల నపై వ్యాస రచన పోటీలలో 78 మంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారని, వ్యాస రచన పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరిచిన విద్యార్థులు వరుసగా, ఎస్‌కె అఫ్జల్ మోమిన్, ఎం.పూజిత, జి.భాగ్యలక్ష్మి, టి.భార్గవ రామిరెడ్డిలకు ముఖ్య అతిధి కాంచనచే బహుమతి ప్రధానోత్సవం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగ మల్లేశ్వర రావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ మస్తాన్ షరీఫ్, ఎన్ఎస్ఎస్ పిఓహెచ్ గంగాధ రరావు, వివిద శాఖల విభాగాధిపతు లు, ఎన్ఎస్ఎస్ వలెంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణ పరిధిలోని జెఎన్‌టీయు ఇంజనీరింగ్ కాలేజీ వద్ద విద్యార్థినీ, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, ఆర్టీసీ బస్ షెల్టర్ ఏర్పాటు చేసి రక్షణ బస్సు సెంటర్‌ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కాకాని జేఎన్టీయూ కళాశాల వద్ద బస్సు సెంటర్‌ని మౌలిక వసతులని పోలీసులు రక్షణ సదుపాయాలని విద్యార్థినీ, విద్యార్థులకు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు.. ఈ ధర్నానుద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు వర్షాలు పడటం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని. కనీసం నించోడానికి చిన్న బస్ షెల్టర్ కూడా ఇక్కడ లేదని, అదేవిధంగా తాగటానికి మంచినీటి సౌకర్యాలు కల్పించాలని పోలీసు వారితో రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ కాకాని జేఎన్టీయూ కాలేజ్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులుతో పాటు సాయి ప్రణీత, ఆదర్శ ప్రణీత్, ప్రియా కీర్తి, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

30న ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట నిరసన

వామపక్ష పార్టీల పిలుపు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ నెల 30వ తేదీన తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతుందని వామపక్షాల నాయకులు శనివారం తెలిపారు. ఈ మేరకు తాడేపల్లి సీపీఎం కార్యాలయంలో మేకా అమరా రెడ్డి భవన్‌లో సీపీఎం, సీపీఐ, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు, ఎంఎల్ పార్టీ నాయకులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగంపై గౌరవం లేదని విమర్శించారు. అమిత్ షా వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 30వ తేదీన జరిగే కార్యక్రమానికి ప్రజాతంత్రవాదులు, లౌకికవాదులు, మేధావులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు వేముల దుర్గారావు, డీవీ భాస్కర్ రెడ్డి, కె.బాబురావు, డి.విజయ్ బాబు, కె.మేరీ, దేవకుమారి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

విశాలాంధ్ర - నరసరావుపేట: పట్టణంలోని వరవకట్టకు చెందిన షేక్ బాబావలీ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. ఆయన పేదకుటుంబానికి చెందిన వ్యక్తి, బంధువుల సహకారం లేకపోవడంతో ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న అనంతరం స్థానిక నరసారావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవిందబాబు సహాయ సహకారాలతో నరసరావుపేట ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ షేక్ మీరావలికి మరణించిన వ్యక్తి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, నరసరావుపేట మాజీ కౌన్సిలర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వ్రత మహోత్సవాలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ధార్మిక చైతన్య సదస్సు, ప్రసాద వితరణ జరిగింది. గోదాదేవికి దీక్షాపరులు, భక్తులు సారె 500 మందితో సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి భక్తులను దీవించి పండ్లు ప్రసాదంగా అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు, కూచిపూడి నృత్యాలు అత్యంత వైభవంగా ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఈ ప్రాంతమంతా జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగింది. త్రిదండి చిన్న జీయర్‌స్వామి భక్తి వచనాలను భక్తులు ఎంత శ్రద్ధతో ఆలకించారు. ఈ మహోత్సవ కార్యక్రమాలను బాపూజీ విద్యాలయం అధినేత, యర్రాకుల తులసిరామ్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.

వీఓఏలను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : యానిమేటర్ల సమస్య లను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు తెలకపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక ఏపీఎంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సమాఖ్య లో 15 సంవత్సరాలు గా పని చేస్తున్న యానిమేటర్లను అన్యాయంగా ఆరు నెలల కితం విధుల్లో నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. వారందరినీ తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

తపాలా కార్యాలయం నిర్మాణానికి కదలిక

విశాలాంధ్ర-దాచేపల్లి : పాతికేళ్ళుగా పడకన పడిన దాచేపల్లిలో తపాలా కార్యాలయం నిర్మాణానికి గాను కొంత మేర కదలిక వచ్చినట్లు తెలిసింది. 1980 ప్రాంతానికి పూర్వం దాచేపల్లిలో కార్యాలయం నిర్మించడానికి స్థలం మంజూరు చేయాలని కోరుతూ తపాలా శాఖ ఉన్నతాధికారులు అప్పటి గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులకు దరఖాస్తు చేశారు. దాంతో గ్రంథాలయం పక్కనున్న పది సెంట్ల స్థలాన్ని గ్రామ పంచాయతీ కేటాయించింది. ఫలితంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్పటి మార్కెట్ రేటు ప్రకారం పంచాయతీకి ధర చెల్లించి తపాలా శాఖ ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకుంది. దాని తర్వాత అందులో కార్యాలయం నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు కోటి రూపాయలు మంజూరు చేసింది. ఆ తర్వాత వివిధ కారణాలతో నిర్మాణానికి నోచుకోలేదు. సకాలంలో పనులు చేయకపోవడంతో ఆ నిధులు వెనక్కు వెళ్ళాయి. ఆ తర్వాత పనులు పడకనపడ్డాయి. దాదాపు 25 సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు తాజాగా మళ్ళీ కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటస్వామి ఇటీవల దాచేపల్లి వచ్చి తహశీల్దార్ కుటుంబరావు, నగర పంచాయతీ కమిషనర్ ఎంవీ అప్పారావును మర్యాద పూర్వకంగా కలిశారు. పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పథకాల గురించి ఆ రోజు జరిగిన రెవెన్యూ సభలో అధికారులకు వివరించారు. అదే విధంగా తపాలా స్థలంలో కార్యాలయం నిర్మాణానికి కూడా సమీపంలో పనులు చేపట్టనున్నట్లు సూచన ప్రాయంగా చెప్పినట్లు తెలిసింది.

విశాలాంధ్ర

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 'విశాలాంధ్ర-2025' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, టీడీపీ యువ నాయకులు లింగా రమేష్, ఎంపీడీఓ పి.శివప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత సాయి శంకర్ మాట్లాడుతూ ప్రకృతి, ప్రాచీన నాగరిక సంస్కృతి, సంప్రదాయాల దృశ్యాలు కళ్ళకు ప్రతిబింబించేలా మల్టీకలర్ కలర్ రంగులతో అందంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రజలకు, పాఠకులకు అందించిన విశాలాంధ్ర యాజమాన్యానికీ, విశాలాంధ్ర విలేకరులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ పీహెచ్ సత్యప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.పురుషోత్తమ్ రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసిస్ట్ రంగారావుకు డాక్టరేట్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రముఖ స్వచ్ఛంధ సంస్థ అసిస్ట్ ఇండియా డైరెక్టర్ జాష్టి

రంగారావుకు సౌత్ వెస్ట్రన్ అమెరికన్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. అసిస్ట్ సంస్థ ద్వారా గత 50 సంవత్సరాలుగా అందించిన సేవలకు గాను తమిళనాడులోని తిరుచురాపల్లిలో ఆ రాష్ట్ర అడిషనల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ రాజ్‌కుమార్ చేతుల మీదుగా ఆయన గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ జె.కృష్ణ హరీష్ తెలిపారు. ఏపీ, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అందించిన సేవలకు ఈ పురస్కారం లభించటం పట్ల అసిస్ట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్లు టి.రామారావు, ఎంవీ రామారావు, పి.రవిబాబు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

సజావుగా బీటెక్ పరీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో బీటెక్ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీతో పాటు బాపట్ల, గుంటూరు కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల సమన్వయకర్త ఆచార్య ఎం. సుబ్బారావు తెలిపారు. ఈ క్రమంలో ఆయన యూనివర్సిటీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎటువంటి మాస్ కాపీలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇన్విజిలేటర్లకు, చీఫ్ సూపరిన్టెండెంట్ లకు ఆదేశాలు జారీ చేశారు.

వైసీపీ పాలనలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్థం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : గత వైసీపీ 5 సంవత్సరాల పాలనా కాలంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్థం అయ్యిందని టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల వ్యవధిలోనే విద్యుత్ కోతలేని రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ మేరకు శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి విద్యుత్ చార్జీలు 8 సార్లు పెంచి పేదల నడ్డి విరిచిన సంగతి మర్చిపోవద్దని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి నిర్వాకంతో 1 లక్షా 29 వేల 500 కోట్ల వడ్డీ ప్రజలపై భారం చేశారన్నారు. సోలార్ ఎనర్జీ పవర్ పర్చేజ్ పేరుతో ఒప్పందం కుదుర్చుకుని రాబోయే 30 సంవత్సరాల పాటు గౌతమ్ ఆదాని గ్రూప్‌తో కొనాలని 1750కోట్ల రూపాయల లంచం తీసుకున్న ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. పోలవరం పూర్తి చేస్తే 2 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుతుందని తెలిసి పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశాడని దుయ్యబట్టారు. అమెరికాలో విద్యుత్ ఒప్పందాల పేరుతో కోట్లాది రూపాయల దోపిడీకి తెరలేపి అతర్జాతీయ నేరస్తుడిగా జగన్ పేరు నిలబెట్టుకున్నాడని, గత వైసీపీ పాలనలో పెంచిన విద్యుత్ చార్జీల మీద మీరే ధర్నాలకు దిగితే మీకు సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైసీపీ పెంచిన విద్యుత్ భారాన్ని నేటికీ ప్రజలు అనుభవిస్తూనే ఉన్నారని, వైసీపీ పెంచిన ట్రూ అప్ చార్జీల నుంచి ప్రజలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు దాసరి రాజా మాష్టారు, కంచర్ల శివ రామయ్య, దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రధాని మన్మోహన్ సింగ్: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాజకీయాలకు, పార్టీల కతీతంగా పనిచేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేద ప్రజల ప్రధానిగా గుర్తింపు పొందారని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు.

ఏపీ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్, నాస్వీల ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు శనివారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిరు వ్యాపారుల సంఘం నాయకులు దూపాటి వెంకట రత్నం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ ఆయన కాలంలోనే గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలైన కార్మిక, కర్షకులకు ఉపాది కల్పించారని అన్నారు. అలాగే సమాచారాన్ని ప్రతి సామాన్య ప్రజలకు అందేలా సమాచార హక్కు చట్టం-2005 ద్వారా ప్రజలకు అందుబాటులో తెచ్చారని గుర్తుచేశారు. పంజాబ్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించిన మన్మోహన్ సింగ్ వివిధ పదవులలో రాణించడమే కాకుండా 35 సంవత్సరాలు నుంచి దేశ ప్రజలకు సేవలందించారన్నారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉండి దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారన్నారు. యూపీఏ ప్రభుత్వంలో ప్రధాన మంత్రిగా ఎన్నికై మెరుగైన సేవలు అందించారన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉండటం వలన పార్లమెంట్‌లో సమాచార హక్కు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో కమ్యూనిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. దేశం నిస్వార్ధ, మేధావి కార్యదీక్షాపరుడు, ప్రజా నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్కే వలి, సాంబశివరావు, శ్రీను, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా సమస్యలపై మరింత విస్తృతమైన పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు శారదాకాలనీలో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థూపం సెంటర్ పార్టీ పతాకాన్ని కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా

దున్నువానికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేయించిన ఘనత సీపీఐకే దక్కుతుందని అన్నారు. సీపీఐ సాగించిన పోరాటాల ఫలితంగా భూ సంస్కరణలు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 48వ డివిజన్ కార్యదర్శి ఇరిగినేని వెంకటేశ్వర్లు, 50వ డివిజన్ కార్యదర్శి రవీంద్రబాబు, నరసింహారావు, పొన్నయ్య, నరసింహారావు, మాల్యాద్రి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మాచర్ల : సుదీర్ఘ చరిత్ర కలిగిన విశాలాంధ్ర పత్రిక యాజమాన్యం ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కెసిపి ప్లాంట్ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికి తీసి, నిర్భయంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంలో విశాలాంధ్ర దినపత్రిక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను తాను ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కెసిపి హెచ్ఆర్ మేనేజర్ జి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మాచర్ల, వీపీసౌత్ విలేకరులు పఠాన్ జాన్ ఖాన్, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

అలరించిన తెలంగాణా ప్రజా నాట్యమండలి సంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో శనివారం తెలంగాణా ప్రజానాట్యమండలి వారు ప్రదర్శించిన సంస్కృతిక ప్రదర్శనలు, వీధి కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులను అలరించాయి. ప్రజానాట్యమండలి నాయకుడు పల్లె నరసింహం ఆధ్వర్యంలో 15మంది కళాకారులు ప్రజానాట్యమండలి పాటలు వీధి నాటికలు జానపద కళారూపాలను తెనాలి వియస్ఆర్ కళాశాల నుండి పలు సెంటర్లలో ప్రదర్శిస్తూ రామకృష్ణ కవి కళాక్షేత్రానికి చేరుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు కీ.శే.లోకం వెంకటేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఈ కళారూపాలను ప్రదర్శించారు. వీధి సెంటర్లలో కోయ నృత్యాలు, సుగాలి నృత్యాలు, పార్టీ పాటలతో మేళవించి ప్రదర్శనలు చేశారు. కళాక్షేత్రంలో ప్రజానాట్యమండలి ప్రతి గుండె ప్రతిధ్వని అనే పాటతో ప్రారంభించి తెలగాణం తెలగాణం సమరానికేగి ఓనమాలు దిద్దిన ప్రాంగణం అంటూ వారి చేసిన నృత్యం ప్రేక్షకుల కరతాళ ధ్వనులకు నోచుకున్నాయి. లోకం వెంకటేశ్వరరావు మీద ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేసిన సేవలను వివరిస్తూ నృత్యాలు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జాతీయ నాయకులు గని, ఆరేటి రామారావు, దేవరకొండ శ్రీనివాస్, నీలాం బ్రం ప్రజాగేయాలను మృధుమధురంగా గానం చేశారు. ఈ సందర్భంగా కళాకారులను లోకం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.

పిన్నెల్లి నోరు అదుపులో పెట్టుకోవాలి: టీడీపీ

విశాలాంధ్ర-మాచర్ల : మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య,

యనముల కేశవరెడ్డి, కొమెరా దుర్గారావు హెచ్చరించారు. విద్యుత్తు చార్జీల పెంపును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై వారు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నాటి జగన్ ఐదేళ్ల పాలనలో పిన్నెల్లి సోదరులు దాడులు దౌర్జన్యాలతో అరాచకాలు సృష్టించి టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారన్నారు. ఐదేళ్లలో సుమారు 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైసీపీదని గుర్తుచేశారు. విద్యుత్ చార్జీల పెంపు భారం జగన్‌మోహన్ రెడ్డిదేనని ఇప్పుడు నిరసనలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. పిన్నెల్లి సోదరులు అరాచక పాలన సాగించారని, అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించారని, ఈవీఎంలు పగలగొట్టిన ఘనత వారిదేనని, ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికల్లో రాచకాలు సృష్టించి, హత్యలు చేయటానికి కూడా వెనకాడలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని నియోజకవర్గంలోకి వస్తున్నావని వారు ప్రశ్నించారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు చేస్తున్నారంటూ మాట్లాడటం దుర్మార్గమన్నారు. తమ అధినాయకులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశిస్తే మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నాయకులు తిరిగే పరిస్థితి కూడా ఉండదని వారు ఘాటుగా హెచ్చరించారు. ఇప్పటికైనా పిన్నెల్లి సోదరులు కవ్వింపు చర్యలు మానుకోవాలని హితవుపలికారు. సమావేశంలో మద్దిగపు వెంకట్రామిరెడ్డి, షేక్ మోసిన్, వజ్రం నాయక్, మాచర్ల వాసు, గోరంట్ల నాగేశ్వరరావు, కుర్రి శివారెడ్డి, బాబుఖాన్, బండారు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలను అధ్యయనం చేయాలి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : బాలబాలికల వికాసం కోసం ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలను విద్యార్థులు అధ్యయనం చేయడం ద్వారా ఆ చట్టాల ద్వారా ప్రయోజనం పొందాలని బొల్లాపల్లి మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జఫరుల్లా సూచించారు. కిసోరి వికాసం బొల్లాపల్లి మండల స్థాయి అవగాహన శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని అసిస్టి కార్యాలయం ఆవరణలో శనివారం జరిగింది. సీడీపీఓ అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం బాలబాలికల మనో వికాసం కోసం శారీరక మానసిక వికాసం కోసం అనేక చట్టాలను రూపొందించిందని అయితే వాటిని సమగ్రంగా అధ్యయనం చేయడం ద్వారా మాత్రమే వాటి ఫలాలు సాధ్యమవుతాయన్నారు. బాలబాలికలు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఇదే క్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు వారికి తగు అవగాహన కార్యక్రమాలను రూపొందించడం ఎంతైనా

అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మండల అభివృద్ధి అధికారి సీతారామయ్య మాట్లాడుతూ విద్యార్థులకు డ్రాప్ అవుట్, బాల్యవివాహాలు వంటివి నివారించడం కోసం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పుడే ఇది సంపూర్ణంగా సాధ్యమవుతుందన్నారు. న్యాయవాది వాణిశ్రీ మాట్లాడుతూ లైంగిక వేధింపుల సమస్యలు ఎదురైనప్పుడు బాలికలు తీసుకోవాల్సిన తక్షణ చర్యలను వివరించారు. డీసీపీఓ కార్యాలయ అధికారి ప్రశాంత్ మాట్లాడుతూ బాలబాలికలను దత్తత తీసుకునే అంశాన్ని గురించి సంపూర్ణంగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

నాట్య శిక్షణతో సందడిగా

దేవాలయ ప్రాంగణం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న నాట్యశిక్షణాతరగతులు తో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం సందడిగా మారింది. నాట్య లెజెండ్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత పసుమర్తి రత్తయ్య శర్మ పూర్వ సాంప్రదాయ రీతిలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ తరగతుల తో పాటు నాట్య కళా పీఠంలో శనివారం నిర్వహించిన ప్రదర్శన పూర్వక నాట్య సదస్సులు యువనాట్యాచార్యులకు దిక్సూచిగా మారింది. విద్యార్థులను ఆలయం చింపచేసిన ఈ సదస్సులకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యం నృత్య శాఖ అధిపతి డాక్టర్ వనజ ఉదయ్ అధ్యక్షత వహించగా కూచిపూడి నాట్య కళా పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు సమన్వయకర్తగా వ్యవహరించారు. మలిదశ కూచిపూడి గురువుల కళాసేవలలు పై పసుమర్తి వెంకటేశ్వర శర్మ,కలాపవిద్య- విశేష వివరణ పై చింతలపాటి పూర్ణచంద్రరావు, కీర్తిశేషులు వేదాంతం రత్తయ్య శర్మ నాట్య ప్రస్థానంపై వేదాంతం వెంకటరామరాఘవయ్య, కూచిపూడి కర్ణాటక సారూప్యతలపైడాక్టర్ వీణామూర్తి, సినీరంగంలో కూచిపూడి భాగవతుల సేవ పై డాక్టర్ కాజ సుబ్రహ్మణ్యం, కూచిపూడియక్షగానాలలో ప్రతినాయక పాత్రలు పై డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు, కూచిపూడి నాట్యంలో వెంపటి రవిశంకర్ ప్రయోగాలపై పసుమర్తి మృత్యుంజయ శర్మ, ఆర్ట అండ్ డాన్స్ త్రో ది లెన్స్ ఆఫ్ హిస్టరీ అండ్ ఆంత్రోలజీ అంశాన్నిగురించివేదాంతం చిన్మయ సింధు, కూచిపూడియక్షగానాల్లోని దరువులుగాత్రవిధానం పై పసుమర్తి రత్తయ్య శర్మ ప్రదర్శనాత్మకప్రసంగాన్ని నిర్వహించారు. నిర్వాహకులు వక్తలను ఘనంగా సత్కరించారు

ప్రజల మన్నలను పొందాలి : పిన్నమనేని

విశాలాంధ్ర-గుడివాడ : ఏ వ్యాపారం అయిన ప్రజల మన్నలను పొందితే వ్యాపారం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేదుతుందని మాజీ మంత్రి

పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్‌లోని అలంకార్ కాంప్లెక్స్‌లో జాస్తి శ్రీహర్ష ఏర్పాటు చేసిన అమరావతి స్వీట్స్ షాపును అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, గోకరకొండ బలరామ్‌లతో కలసి మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 7సం॥లుగా ఏలూరురోడ్డులో స్వీట్స్ షాపును నిర్వహించిన శ్రీహర్ష వినియోగదారులకు రచికరమైన స్వీట్స్‌ను అందజేసి మన్నలను పొందడం జరిగిందన్నారు. నేడు నెహ్రూచౌక్‌లో అమరావతి పేరుతో ఏర్పాటు చేసిన స్వీట్స్ షాపు దినదిన అభివృద్ధి చెందలన్నారు. ఈ కార్యక్రమంలో పాలడుగు దర్మపాల్, నానరావు, జనసేన నాయకులు మజ్జి శ్రీనివాస్, సాయిన రాజేష్, శేఖర్ పాల్గొన్నారు.

యూజీనిక్స్ హేర్‌సైన్సెస్ నన్ను యంగ్‌గా మార్చేసింది: బోనీకపూర్

విశాలాంధ్ర-విజయవాడ : ఇండియాలోని ప్రముఖ హెయిర్ రెస్టోరేషన్ క్లినిక్ అయిన యూజీనిక్స్ హేర్ సైన్సెస్, ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, అందులో బాలీవుడ్ నటుడు బోనీకపూర్ తన అద్భుతమైన హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ ప్రయాణం గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూజీనిక్స్ క్లినిక్‌ను స్థాపించిన డాక్టర్ ప్రదీప్ సేథీ, డాక్టర్ ఆరికా బన్సాల్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అధిక హిట్ అయిన హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సాంకేతికతలు, వాటి ప్రభావం గురించి చర్చించింది. బోనీకపూర్ తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, "సెల్ఫ్-కేర్, ఆత్మవిశ్వాసం అనేవి చాలా విలువైనవి. ఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ తన రూపాన్ని పునరుజ్జీవితం చేసింది. తన ఆత్మాభిమానం సరికొత్తగా మెరుగుపడిందని, తాను ఇంకా యంగర్, కాన్ఫిడెంట్‌గా ఫీలవుతున్నాను' అన్నారు.

అందెలరవళులతో పులకించిన నాట్యక్షేత్రం

కళాకారులతో, కళాభిమానులతో సందడిగా మారిన కళాపీఠం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీసిద్దేంద్రయోగి కూచిపూడి నాట్య కళా పీఠం సహకారంతో నిర్వహిస్తున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల వేడుకల లో భాగంగా రెండవ రోజైన శనివారం నిరంతరంగా కొనసాగిన నాట్య ప్రదర్శనలు రసజ్ఞులైనప్రేక్షకులనుపులకింపజేశాయి. సోలో, బృందనాట్యాలత పాటుకూచిపూడియక్షగానాలు, కూచి పూడి నృత్య రూపకాలు ప్రదర్శించి ఆహుతులైన కళాభిమా నులను పరవశులనుచేశారు. ఇందిరాపరాశరం(హైదరాబాద్) బృందం రంగ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే

కూచిపూడి ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తెలిపే రీతిలోరూపొందించిన హైందవీయం (నృత్యరూపకం)లోని 'పంచమ వేదం' పాటకు ఆబృందం అభినయించిన హావభావాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. "నాట్యరత్న" మాడభూషినిరమణ సిద్ధి (హైదరాబాద్) బృందం 'జగదానంద కారక' అంశాన్ని ఏడుగురునాట్యగురువులు ప్రదర్శించి ప్రేక్షకులను ఆనంద పరవశులను చేశారు. సాహితీ నడింపల్లి (యూఎస్ఏ) నారాయణీయంను, ఏ తేజస్వి ప్రఖ్య(తెనాలి) కొలువిదే గణపతి, శివతాండవంలను ప్రదర్శించారు. వినీలరావు ఉడ్డిశెట్టి (హైదరాబాద్) క్షీరసాగర శయన అంశాన్ని ప్రదర్శించగా యామిని సరిపల్లి (యూఎస్ఏ) బృందం పూజా నృత్యం, 'అభిజ్ఞాన శాకుంతులం' నృత్యరూపకం, భావయామి రామలింగేశ్వర అంశాన్ని ప్రదర్శిం చారు. యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషుబాబు (హైదరాబాద్) బృందం శ్రీరామ నాటకం కూచిపూడి యక్షగానాన్నిప్రదర్శించారు. డాక్టర్ భాగవతుల సేతారాంశిష్యురాలుబిందు అభినయ (హైదరాబాద్) శిష్య బృందంతో సూర్యాష్టకంను, అరుణ రేఖ (ముంబై) భజగోవిందం, క్షీరసాగర శయన అంశాలను ప్రదర్శించింది. డాక్టర్ ఎస్ కృష్ణకుమార్ (కాకినాడ) బృందంకళ్యాణ రామ, స్వాగతం కృష్ణ శరణాగతం కృష్ణ అంశాలను ప్రదర్శించారు, అనుపమ మోహన్ (ఎర్నాకులం) బృందం సంచార ధర.. జయదేవునిఅష్టపది, వాయు రూపం (నృత్య రూపకం) లను ప్రదర్శించారు. పద్మప్రియ (హైదరాబాద్)ఆశా ప్రియ (విజయవాడ)లు రాజగోపాలంభజే అంశాన్ని ప్రదర్శించారు. పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం నృత్య దర్శకత్వంలో ప్రాచుర్యం పొందిన క్షీరసాగర మథనంనృత్యరూపకంను ఆయన కుమార్తె చావలిబాలాత్రిపురసుందరి (హైదరాబాద్) బృందం ప్రదర్శించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వైజయంతి కాశి (బెంగళూరు) బృందం దేహందేవాలయ ప్రోక్తం, భాగవతంలోపూతన(రాక్షసి ప్రవేశఅంశములను ప్రదర్శించి రక్తి కట్టించారు. ఈ సందర్భంగా కళాకారులకు కూచిపూడి హెరిటేజ్‌ఆర్ట్స్ సొసైటీ తరఫున ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ వేదాంతం వెంకట నాగచలపతిరావు (వెంకు) తోపాటు పలువురు నాట్యలెజెండ్లబృందం జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఇదిలా ఉండగా మాజీ ప్రధానమంత్రి పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆకస్మిక మృతి మూలంగా కేంద్ర ప్రభుత్వం వారం రోజులు వాడు సంతాప జనాలు ప్రకటించడంతో కూచిపూడిపతాక స్వర్ణోత్సవాలకు హాజరు కావలసిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు రెండవ రోజు కూడా రా(లే)కపోవటంతో నిర్వాహకులు నిరాశకు గురయ్యారు. అయితే ఆ లోటును కళాభిమానులైన ప్రేక్షకులు భర్తీ చేయటంతో నిర్వాహకులు కాసింత ఊపిరి పోసుకున్నారు.

స్కేటర్ జెస్సీరాజ్‌కు శాప్ చైర్మన్ అభినందన

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్కేటింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రధానమంత్రి బాలపురస్కార్-2025 అవార్డు అందుకున్న స్కేటర్ జెస్సీరాజ్ తన తల్లిదండ్రులతో కలిసి శాప్ చైర్మన్ రవినాయుడు ని ఈరోజు విజయవాడలోని శాప్ కార్యాలయం లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె అందుకున్న అవార్డును, ప్రశంసాపత్రాలను రవినాయుడు కి చూపించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ జెస్సీరాజ్‌ను అభినందిస్తూ సత్కరించడం జరిగింది. ఏపీ క్రీడాకారిణికి ప్రధానమంత్రి బాలపురస్కార్ అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని, క్రీడాకారిణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తిసహకారం ఉంటుందని, సీఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టిలో కూడా పెట్టడం జరిగిందని జెస్సీరాజ్ తల్లిదండ్రులకు శాప్ చైర్మన్ హామీ ఇవ్వడం జరిగింది.

క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి అభినందనలు

మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాపై జరిగిన బాక్సింగ్ డే టెస్టులో వైజాగ్ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి తన తొలి మ్యాచ్‌లోనే అంతర్జాతీయ సెంచరీని సాధించడం అత్యద్భుతం. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆసీస్‌పై అద్భుతమైన తొలి సెంచరీని చేయడం అతని పట్టుదల, కృషి, అంకితభావానికి నిదర్శనం. తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో మోతమోగించిన నితీష్ ప్రదర్శన ఆంధ్రప్రదేశ్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా గర్వించదగ్గ పరిణామం. ఈ సందర్భంగా నితీష్‌కు శాప్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో నితీష్ మరింత ఉన్నతంగా రాణించాలి. అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డులను తన ఖాతాలో వేసుకోవాలని కోరుతున్నాను.

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంతో.. సిద్ధార్థ తెలుగుశాఖ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల తెలుగుశాఖ, నెల్లూరుకు చెందిన ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం శనివారం అంగీకార ఒప్పందం(ఎంఓయూ)పై సంతకాలు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా మూడేళ్లపాటు తెలుగు భాషాసాహిత్యాలకి సంబంధించి ఉమ్మడిగా వివిధ కార్యక్రమాలు చేపడతామని కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎన్.శివకుమార్, సహాయక ఆచార్యులు డాక్టర్ పి.నీరజ, జి.శేషారత్నం, డాక్టర్ సశ్రీ పాల్గొన్నారు.